ప్రజాశక్తి

తూర్పుగోదావరి

శుక్రవారం
జనవరి - 5
2018
పేజీలు 12



ప్రదర్శనకు అగ్రభాగాన మాజీ ఎంపీ మిడియం బాబూరావు, కృష్ణమూర్తి, అరుణ్ తదితరులు



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిడియం బాబూరావు

ఆకట్టుకున్న కొమ్ముడోల నృత్యం- కదంతొక్కిన కార్మికులు

ఉత్సాహంగా ప్రారంభమైన సిపిఎం జిల్లా మహాసభలు

ఎరుపెక్కిన రాజమహేంద్రి

సిపిఎం రాజమహేంద్రవరం 22వ జిల్లా మహాసభలు సందర్భంగా రాజమహేంద్రవరం నగరం గురువారం ఎర్రబారింది. గోదావరి తీరం అరుణవర్ణంగా మారింది. ఎర్రజెండా రెపరెపలతో వీధులన్నీ ఎరుపెక్కాయి. కార్మికులు, కర్షకులు కదం తొక్కారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకుల సందడితో నగరం కళకళలాడింది. ఈ సందర్భంగా జరిగిన ప్రదర్శనలో కొమ్ముడోల నృత్యాలు, రేల నృత్యాలు, ప్రజానాట్యమండలి కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన బహిరంగ సభలో నేతల ప్రసంగాలు ఆలోచింపజేశాయి. అనంతరం రివర్‌బే ప్రాంగణంలో సిపిఎం జిల్లా మహాసభలు ప్రారంభమయ్యాయి.

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సిపిఎం జిల్లా మహాసభలు గురువారం రాత్రి రివర్‌బేలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మహాసభల సందర్భంగా గురువారం మధ్యాహ్నం జరిగిన భారీ ప్రదర్శన నగర ప్రజలను ఆకట్టుకుంది. ప్రదర్శనలో గిరిజన సంప్రదాయ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సుబ్రహ్మణ్య మైదానంలో బహిరంగ సభ నిర్వహించారు. నాయకుల ప్రసంగాలు అందరినీ ఆలోచింపజేశాయి. సభ జరుగుతున్నంత సేపు ప్రజలు ఆసక్తిగా నాయకుల ప్రసంగాలు విన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తప్పుబడుతున్నప్పుడుతూ నాయకులు ప్రసంగిస్తున్నప్పుడు జనం నుంచి స్పందన కనిపించింది. నాయకులు చెప్పే కథలు కూడా సభికులను ఆలోచింపజేశాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ మిడియం బాబూరావు, ఎం.కృష్ణమూర్తి, దడాల సుబ్బారావుతో పాటు జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కార్యదర్శివర్గ సభ్యులు టిఎస్ ప్రకాష్, చింతూరు ఎంపిపి చిచ్చుడి మురళి ప్రసంగాలు కార్మికులు, కర్షకులను, ప్రజలను ఆకట్టుకున్నాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దడాల సుబ్బారావు మాట్లాడుతున్నంత సేపు ప్రజలు ఆసక్తిగా ఆయన ప్రసంగాన్ని విన్నారు. ఉపాధి పనుల్లో యంత్రాలు పనిచేస్తున్నాయని అన్నప్పుడు ప్రజల నుంచి స్పందన లభించింది. ఆయన చెప్పిన ఉల్లి, చేప కథకు విశేష స్పందన లభించింది. త్వరలో రేషన్ షాపులను ఎత్తేసే కుట్ర జరుగుతుందని చెప్పినప్పుడు ప్రజల్లో ఆశక్తిని రేపింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మిడియం బాబూరావు మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, పేదల భూములను చంద్రబాబు ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఎలా మోసం చేస్తున్నాయని ఉదాహరణతో వివరించారు. చాపరాయి సంఘటన, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు ప్రస్తావించినప్పుడు గిరిజనులు స్పందించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ బ్యాంకుల్లో ప్రజల డబ్బును మాయం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని చెప్పినప్పుడు ప్రజలు చర్చించుకోవడం కన్పించింది. రైతులను నాశనం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని చెప్పిన మాటలు రైతులను ఆలోచింపచేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన ముస్లిం మత నాయకుడి హత్యను మసిబూసి మారేడుకాయ చేస్తున్నారన్నారు. చింతూరు ఎంపిపి చిచ్చుడి మురళి మాట్లాడుతూ ఆదివాసీలకు అండగా రాజమహేంద్రవరం ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఉండాలని కోరినప్పుడు ప్రజల నుంచి స్పందన లభించింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు టిఎస్‌ప్రకాష్ మాట్లాడుతూ ఎమర్జన్సీ సమయంలో ఇందిరాగాంధీకి పట్టిన గతే మోడీకి పడుతుందని చెప్పినప్పుడు ప్రజల్లో స్పందన కన్పించింది. సభ జరుగుతున్నంత సేపు ప్రజలు ఆసక్తిగా విన్నారు. అనంతరం రివర్‌బేలో గురువారం రాత్రి సిపిఎం రాష్ట్ర మహాసభలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ప్రతినిధుల సభలో జిల్లా కార్యదర్శి అరుణ్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. దీనిపై రంగాల వారీగా ప్రతినిధులు చర్చించారు.

ఫోటోలు, మరికొన్ని వార్తలు 6,7,12లో

మరో మసీదులో కలకలం

పోలీసులకు ముస్లిముల ఫిర్యాదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం క్రైం

లాలాచెరువు వద్ద మసీదులో మౌజన్ మహ్మద్ ఫరూక్ హత్యకేసు ఘటనను మరువకుండానే స్థానిక జాంపేటలోని ఆల్ హదీస్ మసీదుకు చెందిన మౌజన్ ఎండి ముసిపిల్ ఇస్లామ్ ఇంటి కర్టెన్‌లను గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు తగలబెట్టారు. మౌజన్ హత్యకేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి మీడియా ముందు ప్రవేశపెట్టిన మరుసటి రోజునే మరో సంఘటన చోటుచేసుకోవడం ముస్లింలను ఆందోళనకు గురిచేసింది. గత నెల 30న ఈ మశీదు వెనుక కాలిన మతగ్రంథం దొరికినప్పటికీ విషయం బయటకు వస్తే విద్వేషాలు చెలరేగవచ్చున్న ఉద్దేశంతో మత పెద్దలు గోప్యంగా ఉంచారు. గురువారం సంఘటనతో మశీదు కమిటీ సభ్యులు ఆందోళనకు గురై విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. ఎస్పీ బి.రాజకుమారి, డిఎస్పీ కులశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మశీదు కమిటీ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, వైసిపి ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

కార్టూ'నిజం'



వెంట్రుక.. ముక్కేకదాని..
తీసిపారేస్తారేమో...అనుకున్నాట్ట...!!!

భీమక్రోసుపాలెంలో జన్మభూమి అడ్డగింత


రామచంద్రపురంలో ప్రదర్శన నిర్వహిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

తమ సమస్యలను భీమక్రోసుపాలెం గ్రామస్తులు జన్మభూమి గ్రామ సభను అడ్డుకున్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 2008లో ఇచ్చిన పట్టాలకు భూమిని అందించాలని, దళితుల శ్మశానానికి మార్గం వేయాలని, రహదారులకు మరమ్మతులు చేయించాలని కోరారు. ఆర్‌డిఒ రాజశేఖర్‌కు ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు జనిపల్లి సత్తిబాబు సమస్యలను పరిష్కరించాలని, గత జన్మభూమిలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.

ఆలమూరు :మండలంలోని నర్సిపూడి, చొప్పెళ్లలో సర్పంచులు డెక్కపాటి పాప, మెర్ల సత్యవతి గోపాలస్వామి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంఎల్ఎ చెల్ల జగ్గిరెడ్డి, టిడిపి నియోజకవర్గ జన్మభూమి కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు దండెంగి మమత, ఎఎంసి అధ్యక్షులు ఈదల నల్లబాబు, పిహెచ్‌సి అధ్యక్షులు ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు.

రామచంద్రపురంలో నాట్లు పూర్తి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రబీ సీజన్లో వెదలు పూర్తయ్యాయని రైతులు తెలిపారు. మండలంలో వెల, ఎరుపల్లి, హసన్బాద, తాడేపల్లి, యనమదల గ్రామాల్లో జోరుగా వెదలు చల్లారు. అనంతరం రైతులు కాలిబాటలను కూడా ఏర్పాటు చేశారు. ఈ కాలిబాటల వల్ల రైతులు ఎరువులను చల్లుకునేందుకు, కలుపును నివారించుకునేందుకు అవకాశం ఉంది.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని, అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని మామిడికుదురు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.నాగలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.రెహ్మాన్, గ్రంథాలయ నిర్వాహకులు నయినాల నాగేశ్వరావు, పంచాయతీ సిబ్బంది ఆచంట వెంకటరమణమూర్తి, నయినాల నరసింహమూర్తి(బాబులు), ఉపాధ్యాయులు ఎంవి.నాయుడు, హైస్కూల్ ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కండక్టర్లకు, డ్రైవర్లకు ఉద్యోగభద్రత కల్పించిన ఎన్ఎంయు

ప్రజాశక్తి - అమలాపురం

కండక్టర్లకు, డ్రైవర్లకు ఎన్ఎంయు ఉద్యోగ భద్రత కల్పించిందనిరాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోహన్ అన్నారు. మలాపురం డిపోలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

పోలవరం మహాపాదయాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - మండపేట

పోలవరం ప్రాజెక్టు కోసం ఈ నెల 7,8 తేదీల్లో జరగబోయే మహా పాదయాత్రలను జయప్రదం చేయాలని సిసి అధికార ప్రతినిధి కామన ప్రభాకరరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కామన మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్ర ప్రభుత్వమే పోలవరాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ మహా పాదయాత్ర ధవళేశ్వరం నుంచి ప్రారంభం అవుతుందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, నాయకులు మల్లికార్జున కార్గే, తదితరులు హాజరవుతారన్నారు ఈ డిమాండ్‌లతో చేపట్టనున్న పాదయాత్రను నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మహా పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మేడపాటి రవీంద్రరెడ్డి, నామాల సురేష్‌కుమార్, తదితరులు ఉన్నారు.

500 లోపు ర్యాంకులు 'నారాయణ'కే సొంతం

ప్రజాశక్తి - మండపేట

యునిఫైడ్ కౌన్సిల్ సంస్థ నిర్వహించిన యునిఫైడ్ ఇంటర్‌నేషనల్ ఇంగ్లీషు పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా లెవిల్‌లో 500 లోపు ర్యాంకులు నారాయణ సొంతం చేసుకుందని ఆ స్కూల్ ప్రిన్సిపల్ జివిఎస్.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక నారాయణ స్కూల్లో గురువారం నిర్వహించిన విద్యార్థుల అభినంద సభలో ప్రిన్సిపల్ మాట్లాడారు. 18 మంది విద్యార్థులు అద్భుత ప్రతిభను చూపి 500లోపు ర్యాంకులు కైవసం చేసుకున్నారన్నారు. ఇటీవల జరిగిన సైన్స్ ఒలింపిక్ యాడ్ పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 30 బంగారు పతాకాలు, 7 రజతకం, 3 కాంస్యం పతకాలు సాధించి రెండవ పోటీ పరీక్షకు ఎంపిక అయ్యారన్నారు. అనంతరం ర్యాంకులు, పతకాలు సాధించిన విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించిన ఉపాధ్యాయులను లక్ష్మీనారాయణ, స్కూల్ డీన్ ఎన్.శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

ఎపిటిఎ ఆధ్వర్యాన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని వీరవల్లిపాలెం గ్రామంలో అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఎపిటిఎ) ఆధ్వర్యంలో ముద్రగెడ నాగయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జిల్లాస్థాయి ఇన్విటేషన్ మెన్ భీవుమెన్ టోర్నమెంట్ గురువారం నుంచి శనివారం వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహక కార్యదర్శి ఎం.గణపతిరామారావు తెలిపారు. గురువారం ప్రారంభోత్సవానికి ఎంపిపి సలాది పుల్లయ్యనాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు గంగుమళ్ల కాశీ అన్నపూర్ణ, ముద్రగెడ వీరేశ్వరావు(బబ్లి), సర్పంచ్ బేబికుమారి, స్కూల్ కమిటీ చైర్మన్ సలాదినాగభూషణం పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ ఎపిటిఎ నిర్వహక కార్యదర్శి ముద్రగెడ త్రినాథరావు అమెరికాలో ఉండి ఈ టోర్నమెంట్ నడుపుతున్నారు.


వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ట్రస్టు సభ్యులు

పొలమూరులో ప్రత్యేక వైద్యశిబిరం

ప్రజాశక్తి - అనపర్తి

పొలమూరును సుగర్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి తనవంతు కృషి చేస్తానని, దీనికి స్థానికులు సహకరించాలని బుద్ధవరపు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బిఎస్ఎన్.కుమార్ కోరారు. పొలమూరులో కళ్యాణ మండపంలోని జిబిఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ కుమార్ మాట్లాడుతూ పొలమూరును సుగర్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు, పరీక్షలు చేసేందుకు 4,5,6 తేదీల్లో కళ్యాణ మండపంలో ఉదయం 6 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. జిబిఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం బుద్ధవరపు ఛారిటబుల్ ట్రస్టు, ఆంధ్రప్రదేశ్ విజ్ఞాన భారతి సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిబిఆం ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ జె.సురేష్, హరినాధరెడ్డి, విజ్ఞానభారతి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుబ్బరాయశాస్త్రి, ద్వారంపూడి ఈశ్వర్‌రెడ్డి, కర్రి వీరాంజనేయరెడ్డి, సిహెచ్. సోమిరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ

ప్రజాశక్తి - మండపేట

అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిన్ అని అంధుల పాఠశాల హాస్టల్ నిర్వాహకులు ఎంజె.రత్న అన్నారు. పట్టణంలోని సర్పణిపేటలో ఉన్న ప్రత్యేక ఎయిడెడ్ యుపి అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిన్ 209 మంది జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంచిపెట్టారు. ఈ వేడుకలకు పట్టణ ప్రముఖులతోపాటు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం అంధ విద్యార్థులు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ప్రసాద్‌బాబు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగుబోతు వీరంగం

ప్రజాశక్తి - అనపర్తి

వాటర్‌ట్యాంక్ పైకి ఎక్కి దూకుతానంటూ ఒ తాగుబోతు వీరంగం సృష్టించాడు. కృష్ణా జిల్లా ఉంగుటూరుకు చెందిన బేతంపూడి అబ్రహం స్థానికంగా పరిచయం ఉన్న ఓ వ్యక్తిని కలిసేందుకు బుధవారం రాత్రి అనపర్తి చేరుకున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం మద్యం తాగి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న వాటర్‌ట్యాంక్ పైకి ఎక్కి తనను ఎవరు పట్టించుకోవడంలేదని, ట్యాంక్ పైనుంచి దూకేస్తానని కేకలు వేశాడు. దీంతో ఆసుపత్రి సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అనపర్తి సిఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరి తాగుబోతును అదుపులోకి తీసుకున్నారు.

పట్టపగలు ఇంట్లో చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

పెద్దాపురం మండలం రాయ భూపాల పట్నం గ్రామంలోని మన్యం గోవిందు ఇంట్లో పట్టపగలు దొంగలు పడి సుమారు రూ.2 లక్షలు విలువైన నగలు, నగదు దోచుకున్నారు. గురు వారం ఉదయం గోవిందు కుటుంబ సమేతంగా ఇంటికి తాళాలు వేసుకుని రాజ మండ్రి బంధువుల ఇంటికి వెళ్లారు. మధ్యాహ్నం రాజమండ్రి నుంచి తిరిగి వచ్చి ఇంటి లోపలికి వెళ్లేందుకు ఇంటి తాళాలు తలుపులు చూడగా గెడ పగులకొట్టి కనిపించింది. వెంటనే లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని సామాన్లు చెల్లాచెదురై ఉన్నాయి. ఇంట్లో ఉండాల్సిన ఐదు తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి ఆభరణాలు రూ.25 వేలు నగదు కనిపించలేదని బాధితులు తెలిపారు. సంఘటన తెలిసిన వెంటనే ఎస్ఐ కృష్ణభగవాన్ సంఘటనా స్థలానికి వచ్చి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఎస్ఐ కృష్ణభగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం క్రైం

స్థానిక పుష్కర ఘాట్‌లో సుమారు 50 ఏళ్ల వ్యక్తి గోదావరి నీటిలో మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక త్రీటౌన్ పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక నారాయణరెడ్డి హాస్పిటల్ సమీపంలో గురువారం లారీ ఢీకొని ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అర్తమూరు గ్రామానికి చెందిన కణితి వీర వెంకట సత్యనారాయణాచార్యులు 27 పట్టణంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో ద్విచక్ర వాహన ఎగ్జిక్యూటివ్‌గా ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో తన ఇంటికి బైకుపై వెళుతుండగా నారాయణరెడ్డి హాస్పటల్ సమీపాన వెనుక వస్తున్న లారీ అతనిని తప్పించబోయి ఢీకొంది. దీంతో అతడు కింద పడిపోగా తలకు బలమైన గాయం అయ్యింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మతునికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య ప్రస్తుతం గర్భవతి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-కోటనందూరు



పట్టుబడ్డ గంజాయి

విశాఖజిల్లా రోలుగుంట మండలమైన ఏజెన్సీ ప్రాంతం నుంచి ఆటోలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసినట్టు కోటనందూరు ఎస్ఐ బి.శంకరావు తెలపారు. గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉండడంతో ఆటోను తనిఖీ చేశారు. 20 ప్యాకెట్లలో 40 కేజిల గంజాయి దొరికినట్లు తెలిపారు. రోలుగుంట మండలం రత్నంపేట గ్రామానికి చెందిన యువకులు జూయూరి సూరిబాబు, జార్లపూడి చంద్రశేఖర్, పిల్లా వేణులను అరెస్టు చేసి ఆటోను సీజ్ చేసినట్టు తెలిపారు.

అంధులకు బ్రెయిలీ అక్షరజ్ఞానం

ప్రజాశక్తి- తాళ్లరేవు



బ్రెయిలీకి నివాళులర్పిస్తున్న జెవివి నేతలు

అంధులకు లూయూ బ్రెయిలీ అక్షర జ్ఞానాన్ని అందించారని అటువంటి మేధావి జన్మదిన వేడుకలను నిర్వహించడం ప్రశంసనీయమని జెవివి జిల్లా అధ్యక్షులు కెఎంఎంఆర్.ప్రసాద్ అన్నారు. మండలంలో ఉషోదయ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం లూయిబ్రెయిలీ 209వ జయంతి ఉత్సవాలను సంఘం అధ్యక్షురాలు గుత్తుల సీతామహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ః ఈ సందర్భంగా కెఎంఎంఆర్.ప్రసాద్ మాట్లారు. ఫ్రాన్స్ దేశంలో జన్మించిన లూయిా బ్రెయిలీ చిన్నతనంలో కంటిచూపు కోల్పోయి స్పర్శ ద్వారా ప్రత్యేకమైన లిపిని అంధుల కోసం కనుగొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండియు డబ్ల్యూఎ అధ్యక్షులు దడాల జగదీశ్వరరావు, మహిళా సంఘం నాయకులు అనంతలక్ష్మి, ఈశ్వరీబాయి, వికలాంగసంఘం నాయకులు కావూరి శ్రీనివాస్, స్వర్ణ మహాలక్ష్మి, సబ్బతి దొరబాబు, విత్తనాల గోవిందు, ఎంటి.రాజు పాల్గొన్నారు.

కాపులకు రిజర్వేషన్లు పెద్ద పండుగ

ప్రజాశక్తి-జగ్గంపేట

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి చినరాజప్ప



కాపులకు ప్రకటించిన ఐదు శాతం రిజర్వేషన్లే పెద్ద పండుగ కానుకని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం జగ్గంపేట వచ్చిన ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులకు టిడిపి హయాంలోనే న్యాయం జరుగుతుందన్నారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయడం ద్వారా చాలామందికి లబ్ధితోపాటు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక్ జ్యోతుల నెహ్రూ, డిసిసిబి ఛైర్మన్ వరుపుల రాజా, జ్యోతుల మణి, ఎస్‌విఎస్ అప్పలరాజు పాల్గొన్నారు.

రేషన్ డిపోలపై విజిలెన్స్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-కోటనందూరు

తుని, కోటనందూరు మండలాల్లో ఉన్న రేషన్ షాపులపై గురువారం విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్‌పి ఆర్.గంగాధర్ ఆదేశాల మేరకు డిఎస్‌పి ఎన్‌విఎస్ మూర్తి బృందం తుని రూరల్ ప్రాంతమైన డి.పోలవరం, రేఖవానిపాలెం గ్రామాల్లో ఉన్న షాపునెం. 21, 18 షాపులపై తనిఖీలు నిర్వహించారు. ఉండాల్సిన నిల్వకన్నా అధికంగా బియ్యం, పంచదార ఉండడంతో ఈ షాపులను సీజ్ చేశారు. కోటనందూరు మండలంలో టి.కొట్టం, కోటనందూరు గ్రామాల్లో ఉన్న రేషన్‌డిపోలపై తనిఖీలు చేగా షాపు నెం.35, 36, 37, 19లో బియ్యం, పంచదార అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించామని చెప్పారు. ఈ షాపులను సీజ్ చేసినట్టు చెప్పారు. ఈ దాడుల్లో విజిలెన్స్ తహశీల్దారు గోపాలరావు, ఎఒ మహేష్, సిఐలు టి.రామ్మోహనరెడ్డి, సాయిరమేష్, సత్య కిషోర్, ఎస్ఐ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని దీక్షలు

ప్రజాశక్తి - కాకినాడ

ఎస్‌సి వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్ళాలని ఎంఆర్‌పిఎస్ నగర అధ్యక్షులు పలివెల నవీన్ ఆధ్వర్యంలో గురువారం రిలే ఉపవాస దీక్షలు నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన దీక్షల్లో ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి సత్తిబాబు మాట్లాడారు. శాంతియుతంగా ఉద్యమం నిర్వహిస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. ఎస్‌సి వర్గీకరణ కోసం తక్షణం అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లే విధంగా రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు కృషి చేయాలన్నారు. నవీన్ మాట్లాడుతూ శాంతియుతంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపాటి శ్రీను, పువ్వల భాస్కరరావు, నురుకుర్తి రాజు, భూపతి అప్పారావు, పెదపూడి ప్రకాష్, వంగలపూడి సుధాకర్, మోర్త యేసు, లంకా సంసోను తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వామ్యం అవసరం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరంలో స్వచ్ఛ ర్యాలీ



గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవాలని ఏలేశ్వరం చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి అన్నారు. ఈ మేరకు ఏలేశ్వరం పురవీధుల్లో వివిధ కళాశాలల విద్యార్థులతో కలిసి గురువారం భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రతిఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ, కౌన్సిలర్లు సుంకర రాంబాబు, శిడగం కన్నారావు, కడింశెట్టి వాసు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు లెక్చరర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌పై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి- తాళ్లరేవు



ర్యాలీలో పాల్గొన్న హైస్కూల్ విద్యార్థులు

స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ నినాదంతో నామన వెంకా యమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ చేశారు. ప్రజలందరూ మరుగుదొడ్లు నిర్మించుకుని వాటిని ఉపయోగించాలని వీధులను పరిశుభ్రంగా ఉంచాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీ సంతపేట సెంటర్ నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకూ సాగింది. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు హైస్కూల్ హెచ్ఎం మందాల వీరభద్రరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.జ్యోతి, పిఇటిలు నరాల శ్రీహరి, నాగు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరకు తోట దగ్ధం : రూ.2 లక్షల ఆస్తినష్టం

ప్రజాశక్తి - గండేపల్లి



దగ్ధమవుతున్న చెరకు తోట

గండేపల్లి రామయ్యపాలెం వెళ్లే రహదారిలో రోడ్డు పక్కనే ఉన్న చెరుకుతోట గురువారం దగ్ధమయ్యింది. గండేపల్లి గ్రామానికి చెందిన రైతు కంటిపూడి నరేంద్రకు చెదిన ఏడెకరాల చెరుకు తోట విద్యుత్ తీగ తగలడంతో షార్ట్ సర్క్యూట్ అయ్యి దగ్ధమయ్యింది. సమాచారం తెలుసుకున్న స్థానికులు కంటిపూడి సత్యనారాయణ, సుంకవల్లి రమేష్, ఇప్పెర్ల రామకృష్ణ రైతులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తూ ఫైరింజన్‌కు సమాచారం అందించడంతో ఫైరింజన్ వచ్చి మంటలను అదుపు చేసింది. అప్పటికే సుమారు రెండెకరాలపైన చెరుకుతోట దగ్ధమైందని రైతులు తెలిపారు. నష్టం సుమారు రూ.2 లక్షలు ఉంటుందని రైతు తెలిపారు.



అరెస్టయిన తండ్రీకొడుకులు

మోసం కేసులో తండ్రీ కొడుకులు అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

నకిలీ ధ్రువపత్రాలు సష్టించి ప్రభుత్వ ఉద్యోగం కొట్టేయాలనుకున్న కేసులో తండ్రా కొడుకులను పోలీసులు అరెస్ట్ చేశారు. టూ టౌన్ సిఐ ఉమర్ తెలిపిన వివరాలివి. మండపేటకు చెందిన కొంగర తమ్మయ్య దొర పోలీసు శాఖలో ఉద్యోగం చేస్తూ మతి చెందారు. ఆయన భార్య విజయ లక్ష్మి కూడా మతి చెందారు. వారికి కుమారుడు సునీల్ కుమార్ ఉన్నాడు. ఈ నేపథ్యంలో మృతుని స్నేహితుడు కరణం కృష్ణమూర్తి తన కుమారుడు చంద్రశేఖర్‌కు ఉద్యోగం కోసం నకిలీ సర్టిఫికెట్ తయారు చేశాడు. ఉద్యోగి చనిపోయిన ఆరేళ్లకు ఉద్యోగం కోసం ఎస్‌పిని కలిశారని చెప్పారు. ఎవరైనా చనిపోతే ఐదేళ్లలోపు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలి. ఈ నేపథ్యంలో కృష్ణమూర్తి కోర్టుకు వెళ్లాడు. దీనిలో భాగంగా సర్టిఫికెట్లు పరిశీలించగా దొంగ డెత్ సర్టిఫికెట్ సృష్టించినట్టు వెల్లడయ్యింది. ఈ కేసులో తండ్రీ కొడుకులైన కష్ణమూర్తి, చంద్రశేఖర్‌లను అరెస్ట్ చేశామని సిఐ ఉమర్ తెలిపారు.

బస్సు నుంచి జారిపడి గాయాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం క్రైం

బస్సు నుంచి దిగుతూ జారిపడి ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. కోరుకొండ మండలం గానుగూడెంకు చెందిన గెడ్డం భాస్కరరావు బుధవారం రాత్రి రాజమహేంద్ర వరం నుంచి బస్సులో కోరుకొండ వెలుతున్నాడు. కోరుకొండ వద్దకు వెళ్లేసరికి వెలుతున్న బస్సు నుంచి దిగడంతో పడిపోయాడు, దీనితో తీవ్రంగా గాయపడిన భాస్కరరావును 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం క్రైం

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు, పొట్టిలంకకు చెందిన ముక్తేశ్వరరావు తన బైకుపై బుధవారం కోరుకొండ నుంచి రాజమమండ్రి వస్తున్నాడు. బూరుగుపూడి వద్దకు వచ్చేసరికి బైకుకు ఆవు అడ్డుగా రావడంతో డివైడర్‌ను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. అతడిదని ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందు తున్నాడు. రత్నంపేటకు చెందిన మేడిశెట్టి సత్యవతి గురు వారం రాత్రి క్వారీ మార్కెట్ వద్ద నడుచుకొంటూ వస్తుండగా బైకు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది, ఆమెను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది.

ఇద్దరి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం క్రైం

రెండు వేర్వేరు సంఘటనల్లో గురువారం ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు, ఎపి గార్డెన్‌కు చెందిన మల్లాడి రాజేష్ తన భార్య ఆకాంక్షతో గొడవ పడి మనస్తాపం చెంది బ్లేడుతో చేయి కోసుకున్నాడు, తీవ్ర రక్తస్రావం కావడంతో ఆటోలో అతనిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు, శ్రీరంగపట్నానికి చెందిన వేమగిరి దుర్గా ప్రసాద్ కడుపు నొప్పితో బాధపడుతున్నాడు, ఆ బాధ భరించలేక గురువారం ఇంటి వద్ద పురుగులమందు తాగాడు. అతడిని కుటుంబికులు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

ఇద్దరు వ్యక్తులపై దాడి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం క్రైం

రెండు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులపై దాడి చేశారు. గంటాలమ్మ గుడి వీధికి చెందిన అర్జున్‌కుమార్‌పై పక్క షాపునకు చెందిన తారాసింగ్, రాజు సింగ్ బైకు విషయంలో గొడవ పడ్డారు. అర్జున్ కుమార్‌పై దాడి చేశారు, అర్జున్‌కుమార్ తీవ్రంగా గాయపడగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, సంజీవినగర్‌కు చెందిన కుప్పాల శంకరరావు తన అన్న కుప్పాల సోమరాజు ఇంటి విషయంలో గొడవపడి కర్రతో దాడి చేశారు. గాయపడ్డ శంకరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

కొరెగావ్ నిందితులను శిక్షించాలి : మాలమహానాడు

ప్రజాశక్తి - కాకినాడ

కొరెగావ్ నిందితులను కఠినంగా శిక్షించాలని మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కా రాజశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పాత బస్టాండ్‌లోని కార్యాలయంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజశేఖర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ 16 మంది మృతి చెందడానికి కారణమైన బ్రాహ్మణులూ, ఆర్ఎస్ఎస్ వారిని కేంద్ర ప్రభుత్వమే ప్రోత్స హించిందని అన్నారు. సంఘటనకు కారణమైన వారిని తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎస్.సూర్యనారాయణ, డి.జోయల్, డి.అనిల్, ప్రకాష్, సత్యానందం, మనోజ్ఞ, మెరీనా, బి.శ్రీను పాల్గొన్నారు.

ఆర్‌పిఐ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సూర్యనారాయణ

ప్రజాశక్తి- కాకినాడ

రిపబ్లికెన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అయినాపురపు సూర్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగు రాష్ట్రాల కన్వినర్ పేరం శివనాగేశ్వరరావు గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు రామదాస్ అథవాలే ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నియామకం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పిట్టా వరప్రసాద్‌ను నియమించారు.

సూర్యారావుపేటలో పల్స్ శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట పంచాయతీ ఆవరణలో గురువారం పల్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవకుమార్ పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది వివిధ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ, ఇర్ఫాన్ , అమీనా, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ ట్రైనింగ్‌ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట స్థానిక టిటిడిసి కార్యాలయంలో ఎస్ఆర్‌టిపి ట్రైనింగ్‌ను గురువారం ట్రైనీ కలెక్టర్ ఒ.ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కో -ఆర్డినేటర్ ప్రసాద్, సత్యబాలను ట్రైనింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ కాలపరిమితి, నిధులు. ట్రైనింగ్ అనంతరం ప్లేస్‌మెంట్స్‌ను గురించి అడిగారు. అనంతరం విద్యార్ధులతో సమావేశం అయ్యారు. ఆయన వెంట డిఆర్‌డిఎ అధికారి శ్రీనాధ్ ఉన్నారు.

పట్టుపురుగుల పెంపకంలో తేమ నియంత్రణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టుపురుగుల పెంపకంలో తేమ నియంత్రణ పాటించాలని సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్త శ్రీనివాస్ తెలిపారు. చేబ్రోలులో పట్టుపురుగుల పెంపకం షెడ్లు, మల్బరీ తోటలను పట్టుపరిశ్రమ శాఖ డిడి రామరాజుతో కలిసి ఆయన సందర్శించారు. చెందుర్తి రోడ్డులోని సాకిరేరింగ్ సెంటర్‌ను పరిశీలించారు. వివిధ దశలలో ఉన్న పట్టు పురుగులను హెచ్చింగ్ శాతాన్ని తెలుసుకున్నారు. మల్బరీ తోటలు పరిశీలించి ఆకుల నాణ్యతను, యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. శీతాకాలంలో అధిక తేమ లేకుండా గది ఉష్ణోగ్రతను నియంత్రించాలని సూచించారు. అధిక తేమ ఉంటే పట్టు పురుగులకు వివిధ రకాల రోగాలు సోకే అవకాశాలు ఉందన్నారు. మల్బరీ తోటలో బూజు తెగులు నివారణకు యం45 మందును పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌బి శాస్త్రవేత్త అశోక్‌కుమార్, ఎఎఫ్ఒ పోలేటి అప్పారావు, పిఎ ఎ.మౌళి పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా విద్యార్థులు



సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పెద్దాపురం

దేశం సర్వతోముఖాభివృద్ధికి విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు అన్నారు. పెద్దాపురం మండలం దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.శర్మ అధ్యక్షతన జరిగిన వ్యాపార, పారిశ్రామిక రంగాల నైపుణ్యాలపై సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికీకరణకు సాంకేతిక పురోభివృద్ధికి ప్రోత్సాహాలు అందిస్తున్నాయని చెప్పారు. ఉన్నత విద్యలో ప్రతిభావంతులైన వారు పారిశ్రామిక రంగంలో అడుగు పెట్టడం వల్ల దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. సిఇఒ కంపెనీ నేషనల్ అడ్వైజర్ సివి.రామరాయులు కోఆర్డినేటర్ ఎ.చంద్రకిరణ్ ప్రభుత్వం చిన్న పరిశ్రమలు తీస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను వివరించారు. ప్రాజెక్టు రిపోర్టుల తయారీ, యూనిట్స్ స్థాపన, వనరులు, యాజమాన్యం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఎఒ సందీప్, ఇఒ జెన్నీబాబు, టిపి రాఘువేంద్రరావు, ఎసిఒ పెదకాపు పాల్గొన్నారు.

పెద్దాపురంలో చెంబుకు శవయాత్ర

ప్రజాశక్తి-పెద్దాపురం

బహిరంగ మలవిసర్జన పూర్తిగా తొలగింపు కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం పట్టణ పరిధిలో గురువారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చెంబు శవయాత్ర నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వెనుక ఆవరణలో ఉన్న మహాత్మగాంధీ మున్సిపల్ పాఠశాల నుంచి ప్రారంభమైన ఈ చెంబు శవయాత్ర మున్సిపల్ సెంటర్, మెయిన్‌రోడ్డు మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిఆర్.శేషాద్రి, మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిడ్‌రాజు, టిఎల్ఎఫ్ అధ్యక్షులు గాలి లక్ష్మి, సిపిఆర్ఒ కె.శైలజ, శ్రీదేవి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

రవీంద్ర భారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నాసా ప్రోజెక్ట్ సబ్మిట్‌లో రవీంద్రభారతి విద్యార్థులు ప్రతిభను కనబరిచారని డాక్టర్ వైఆర్ సత్యాజీరావు ప్రశంసించారు. గురువారం కాకినాడ రవీంద్రభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. గత 2009వ సంవత్సరం నుంచి నేటి వరకూ 28మంది నాసా ప్రాజెక్టు సబ్మిట్‌లో ప్రతిభను కనబరిచారన్నారు. ఈ సందర్భంగా కాకినాడ డివిజన్ డీన్ ఊర్వశి, ప్రిన్సిపల్స్ టివి.సుబ్బారావు, బి.శిరీష, డిఐటి శ్రీనివాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అభినందించారు.

జ్యోతుల ఫౌండేషన్‌కు మంత్రి అభినందన


ప్రహరీని ప్రారంభిస్తున్న చినరాజప్ప

ప్రజాశక్తి-జగ్గంపేట

నియోజకవర్గంలో జ్యోతుల ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడాన్ని మంత్రి నిమ్మకాయ ల చినరాజప్ప అభినందించారు. మండలంలోని కాండ్రేగుల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జ్యోతుల ఫౌండేషన్ ద్వారా రూ.4.86 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీని ఆయన గురువారం ప్రారంభించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు సమకూర్చేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. పాఠశాలలో చక్కటి వాతావరణాన్ని నెలకొల్పిన ఉపాధ్యాయుడు పివివి.సత్య నారాయణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఆవరణలో ఏరా ్పటు చేసిన జన్మభూమి పార్కు, స్వచ్ఛ భారత్, డ్రిప్ ఇరిగేషన్, కాంపౌండ్ హాలు చుట్టూ జాతినాయకుల పెయింటింగ్‌లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు, డిసిసిబి ఛైర్మన్ వరుపుల రాజా, అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అత్తులూరి సాయిబాబు, ఎంఇఒ ఆర్.స్వామి, నాయకులు రామిశెట్టి చంద్రరా వు, వరుపుల శ్రీరంగనాయకులు, బుర్రి భీముడు, ప్రధానోపాధ్యాయురాలు రమాజ్యోతి పాల్గొన్నారు.

గ్రామాల్లో జన్మభూమి కోలాహలం

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోటలో సర్పంచ్ కుంచె గాంధీ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో గుడా డైరక్టర్ ఎలిశెట్టి నాని పాల్గొన్నారు. పెద్దాపురం పట్టణంలో 13,14,15,16 వార్డుల్లో ఆయన వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు పాల్గొన్నారు.

పెదపూడి : వ్యవసాయ రంగంలోని ఆధునికీకరణకు టిడిపి కృషిచేస్తుందని అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కరకుదురు, దోమాడల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

గండేపల్లి : ప్రజాసమస్యలను పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ డైరక్టర్ కందుల కొండయ్యదొర అన్నారు. గురువారం సుబ్బయమ్మపేటలో సర్పంచ్ బొండా శ్రీను ఆధ్వర్యంలో, ఉప్పలపాడులో సర్పంచ్ అడబాల భాస్కరావు ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొన్నారు.

ఏలేశ్వరం : పి. రాయవరంలో ఉపసర్పంచ్ పలివెల బాబురావు అధ్యక్షతన జరిగిన జన్మభూమిలో జెసి ఎ.మల్లికార్జున ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు జ్యోతుల పెదబాబు తదితరలు పాల్గొన్నారు.

కోటనందూరు : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుని మార్కెట్‌యాడ్ ఛైర్మన్ యనమల కృష్ణుడు అన్నారు. గురువారం జగన్నాథపురం, కెఒ అగ్రహారం గ్రామాల్లో, తునిలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : పులపర్తి

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోనే గ్రామీణ ప్రాంతాల అభివద్ధి జరుగుతుందని, గ్రామ స్వరాజ్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగు వేస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ పులపర్తి నారాయణమూర్తి చెప్పారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో వక్కలంకఃలో రూ.15 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని ఎంఎల్ఎ గురువారం ప్రారంభించారు. సర్పంచ్ యనమదల పద్మావతి రాజబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ నూతన పంచాయతీలు నిర్మించి ప్రజలకు చిత్తశుద్ధితో సేవలందిస్తున్నామన్నారు. ప్రజాల సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమంలో గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి డి.వివి.సత్యనారాయణ, జెడ్‌పిటిసి పెదబాబు, టిడిపి మండల కార్యదర్శి గూడాల ఫణి, సొసైటీ అధ్యక్షులు జి.వి.రాఘవులు, ఆత్మ చైర్మన్ పబ్బినీడి రాంబాబు, జన్మభూమి స్పెషల్ అధికారి కె.దుర్గాప్రసాద్, ఎంఎ ి డిఒ టి.ఎస్.విశ్వనాధ్, ఎమ్మార్వో శ్రీనివాస్, విద్యాశాఖాదికారి ఎం.సుభాష్ బాబు, పితాని కేశవ, నాయకులు పాల్గొన్నారు.

ధరల సమాచారం

కూరగాయల ధరలు (రైతు బజార్ నిన్నటివి)

కూరగాయలు	(కిలో రూ.	కూరగాయలు	(కిలో రూ.)
టమాటా	34	ఉల్లిపాయలు	25
వంకాయ	14	బంగాళాదుంప	11
వంకాయ(దొమ్మేరు)	14	చేమ, కంద	22, 20
వంకాయ(గులాబి)	12	అల్లం	32
పచ్చిమిర్చి	24	బొబ్బర్లు	24
బెండ	22	పొట్లకాయ	12
కాకరకాయ	22	ఆనబకాయ	10
బీరకాయ	18	అరిటికాయ	5
దొండకాయ	18	దోసకాయ	8
కాలీఫ్లవర్	-	కీరదోస	-
క్యాబేజీ	30	పెండలం	28
క్యారెట్	28	బీన్స్‌కాయ-గింజలు	64
చిక్కుళ్లు	32	క్యాప్సికమ్	64
గోరుచిక్కుళ్లు	34	చిలకడదుంప	17
		బఠాణి	26
		బీట్‌రూట్	48

నిత్యావసరాల ధరలు కిలో (రూ.)

కందిపప్పు	70
పెసరపప్పు	80
సెనగపప్పు	85
మినపప్పు	76
ఇడ్లీ రవ్వ	26
మైదా	30
బన్సీనూక	34
పెసలు	30
వెల్లుల్లి	100
పంచదార	42
బెల్లం	52
జీలకర్ర	125
ఆవాలు	45-50
గోకవరం చింతపండు	110
పువ్వు చింతపండు	96
ఎండుమిర్చి	100
వేరుసెనగుళ్లు	110

బియ్యం	50కిలోలు (రూ.)
పిఎల్.మసూరి	1500-1600
సోనామసూరి	1600-2000
కర్నూలు సోనా	1650-2000
బిపిటి	2100-2200
స్టీమ్ సోనా	1350-1600
కళ్యాణి	2700-2900

నూనెలు	కిలో(రూ.)
సన్‌ఫ్లవర్	80
వనస్పతి	66-78
వేరుశనగ	115
గానుగ నూనె	186
పామాయిల్	62
సోయాబీన్	75-80
రైస్‌బ్రాన్ ఆయిల్	65-80

బంగారం

24 క్యారెట్లు (10 గ్రా) 30,850

వెండి (కిలో) 38,575

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి క్వింటాళ్లలో	ధర (నిన్నటి) (రూ॥లలో)
కొత్త కొబ్బరి	10,000
రెండో రకం	
కురిడీ గండేరా (పాత)	11,500
గటగట (పాత)	7,500
గండేరా (కొత్త)	11,000
గటగట (కొత్త)	7,000
నీటికాయ(వెయ్యింటికి)	
పాత(ముక్కుడు)కాయ	10,000- 10,500
కొత్త(పచ్చి)కాయ	10,000- 11,500
కొబ్బరినూనె మార్కెట్	
15 కిలోలకు	2,100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కంటికి (నిన్నటివి)

రకం	గరిష్టం రూ.	కనిష్టం రూ.
కర్పూర	350	200
చక్రకేళి (తెలుపు)	350	150
చక్రకేళి (ఎరుపు)	500	300
అమృతపాణి	340	250
భుషావళి (పచ్చ)	250	100
దేశవాళి (కూర అరటి)	300	100

అనపర్తి నాన్‌వెజ్ రూ.కిలో)

ఫారం	రూ.90
రిటైల్ లైవ్	రూ. 105
బ్రాయిలర్	రూ.147
స్కిన్‌లెస్	రూ.173
కోడిగుడ్డు(రైతు ధర)	రూ.3.88
మటన్	రూ.420
చేప	రూ.150

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్స్ (కిలో ఒక్కటింకి రూ.లలో) నిన్నటివి

20 కౌంట్ - 680	42 కౌంట్ - 380	51-60 - 340
25 కౌంట్ - 500	43- 45 - 380	63-70 - 300
30 కౌంట్ - 440	46-47 - 370	73-80 - 290
32 కౌంట్ - 420	50 కౌంట్ - 360	83-90- 270
40 కౌంట్ - 410		93-100 - 240

నేడే సినిమా

కాకినాడ : తిరుమల : జుమాంజి **వీర్ కమల్ :** 2కంట్రీస్ **ఆనంద్ :** 2కంట్రీస్, **అంజని :** ప్రాజెక్ట్ జెడ్, **సంగీత్ :** ఒక్క క్షణం, **గీత్ :** జుమాంజి (మార్నింగ్ షో, మ్యాట్నీ) టైగర్ జిందాహై (ఫస్ట్ షో, సెకండ్‌షో) **దేవీస్క్రీన్ 1 :** ఎంసిఎ, **దేవీస్క్రీన్ 2 :** ఆక్సిజన్, **దేవీ స్క్రీన్ -3** 2కంట్రీస్ **శ్రీప్రియ :** ఎంసిఎ **పద్మప్రియ:** హలో **సిఅండ్‌సి-1** ఎంసిఎ, **సిఅండ్‌సి-2 :** హలో, **లక్ష్మి :** ఒక్కక్షణం, **సత్యగౌరి :** గృహం

రాజమహేంద్రవరం :- శ్యామల : రాజా ది గ్రేట్, **కుమారి :** ఎంసిఎ, **అనుశ్రీ సినిమాస్ :** మళ్లీరావా, **రంభ:** 2కంట్రీస్, **ఊర్వశీ :** మళ్లీ రావా..., **మేనక :** జుమాంజి, **స్వామి :** హలో, **అశోక :** ఎంసిఎ, **గీతాఅప్సర :** ఎంసిఎ, **శివజ్యోతి :** 2కంట్రీస్, **నాగదేవి :** జవాన్ **సూర్యాప్యాలెస్ :** ఒక్కక్షణం, **సూర్యామినీ :** జుమాంజి, **రాజా :** ఎంసిఎ **విఎస్‌మహాల్ :** ఎంసిఎ,

ధవళేశ్వరం : మురళీ కృష్ణ : 2కంట్రీస్

అమలాపురం : వెంకట పద్మావతి సినీ ఫ్లెక్స్ (వి.పి.సి) (స్కీన్1) : ఎంసిఎ కంట్రీస్, **(స్కీన్2)** జవాన్ **శ్రీ వెంకటరమణ (ఎసి) :** 2కంట్రీస్ **వెంకటరామ (ఎసి) :** జుమాంజి, **శేఖర్ (ఎసి) (స్కీన్1 :** హలో, **స్కీన్ 2 :** ప్రోజెక్ట్-2, **రమా(ఎసి) :** ఒక్కక్షణం, **శ్రీగణపతి :** ఆక్సిజన్

రంపచోడవరం లలితా : ఎంసిఎ, **చింతూరు : ఓం నవయుగ టాకీస్** ఎంసిఎ, **రాజవొమ్మంగి : శ్రీవెంకటేశ్వర :** ఆక్సిజన్

అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం : యనమల

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

సమాజం ఉన్నచోట సమస్యలు ఉంటాయని, ప్రభుత్వం ఆ సమస్యలను తీర్చి అభివృద్ధి చేసేందుకు ప్రజల సహకారం కూడా అవసరమని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. పెదగాడవిల్లిలో గురువారం అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి– మా ఊరు గ్రామసభలో మంత్రి యనమల పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలంతా సహకరిస్తే 2019 ఆఖరి నాటికి అన్ని గ్రామాల్లోని, అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుక చంద్రన్న బీమా పథకం మంజూరు పత్రాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించారు. ఈ కార్యక్రమంలో తదితర శాఖల అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ పోవడంపై మంత్రి అసహనం

జన్మభూమి గ్రామ సభలో మంత్రి యనమల రామకృష్ణుడు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని గొప్పగా చెబుతున్న సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో మంత్రి అసహనానికి గురై విద్యుత్ శాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐ.పోలవరం : ప్రజల వద్దకు పాలన అంటూ టిడిపి ప్రభుత్వం గురువారం భైరవపాలెం, ఎదుర్లంక గ్రామాల్లో ఆయా సర్పంచులు వెంటపల్లి ధనమ్మ, మోర్తా ఆశ్విరత్న వీరరాఘవులు అధ్యక్షతన సభను నిర్వహించారు.

ఆత్రేయపురం : సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి–మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొత్తపేట ఎఎంసి చైర్మన్ వేగేశ్న చంద్రరాజు అన్నారు. రాజవరం, వెలిచేరు గ్రామాల్లో సర్పంచులు కోమలి సత్యనారాయణ, వేగేశ్న పద్మావతి ఆధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎం.పాండురంగారావు, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎంపిడిఒ ఝాన్సీ, ఎంపిపి వాకలపూడి వెంకట కృష్ణారావుపాల్గొన్నారు.

అల్లవరం : మండలంలోని కోడురుపాడు, బెండమూర్లంక గ్రామాల్లో జన్మభూమి–మాఊరు 5వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా ఝాన్సీ లక్ష్మీగౌరి, సర్పంచ్ గుబ్బల సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపిపి గుబ్బల మాతాకస్తూరి, నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, టిడిపి మండలాధ్యక్షలు దాట్ల గోపిరాజు, ఎంపిడిఒ వి.శాంతామణి, తహశీల్దార్ వడ్డి సత్యవతి పాల్గొన్నారు.

ముమ్మిడివరం : మండలంలోని గేదెల్లంక గ్రామంలో జరిగిన జన్మభూమి–మాఊరు గ్రామసభకు సర్పంచ్ కాశి దాదామణి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ సుబ్బరాజు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎంపిడిఒ రాంబాబు, తహశీల్దార్ వీర్రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రావులపాలెం : మండలంలోని దేవరపల్లిలో సర్పంచ్ గన్నవరపు వెంకటరావు అధ్యక్షతన 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శేషగిరిరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, బొక్కా భారతి, నామాల నాగేశ్వరరావు, అప్పారి విజయకుమార్, తహశీల్దారు సిహెచ్.ఉదయ భాస్కర్, ఎంపిడిఒ వై.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా మంజూరు పత్రాన్ని అందిస్తున్న యనమల

6న ఎస్‌సి, ఎస్‌టి జాబ్ మేళా

ప్రజాశక్తి – ముమ్మిడివరం

ఎస్‌సి, ఎస్‌టి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ కారెం శివాజి కోరారు. గురువారం అనాతవరంలోని ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టి నిరుద్యోగ యువతకు ఎస్‌సి కార్పొ రేషన్, సెట్రాజ్‌ల ఆధ్వర్యంలో 36 ప్రయివేట్ కార్పొరేట్ సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 6న ప్రసిద్ధ కళాశాలల్లో నిర్వహించే జాబ్ మేళాలలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు

ప్రజాశక్తి – ఆత్రేయపురం

మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు వాహనంలో సంచరిస్తున్నామన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు తారసపడితే వెంటనే తమకు సమాచారం అందించాలని చెప్పారు.

వికలాంగుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

విలసవిల్లికి చెందిన వికలాంగుడు నందుల నాగేశ్వరరావు తండ్రి ఆదినారాయణ ఇటీవల మృతి చెందాడు. పేద కుటుంబం కావడంతో గురువారం ఆ కుటుంబానికి జనసేన పార్టీ కార్యకర్తలు 50 కేజీలు బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. పేదలను ఆదుకునేందుకు పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు కడియం సందీప్, సలాది చైతన్య, ఆకుల రవి, సాకా రాంబాబు, జిన్నూరి మణికంఠ, గనిశెట్టి కిషోర్ పాల్గొన్నారు.

మెట్లపేరిట మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి – అమలాపురం

మాజీ మంత్రి, టిడిపి సీనియర్‌నేత స్వర్గీయ మెట్ల సత్యనారాయణరావు 77వ జయంతి సందర్భంగా ఆయన తనయుడు మెట్ల రమణబాబు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చినరాజప్పతో, మంత్రి యనమల గురువారం ప్రారంభించారు. మెట్ల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి మెట్ల లేనిలోటు రాష్ట్ర పార్టీకి తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు, పి.గన్నవరం ఎంఎల్ఎ పులపర్తి నారాయణమూర్తి, కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, చిల్లా జగదీశ్వరీ, టిడిపి జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్ చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమలి, మాజీ ఎఎంసి చైర్మన్ అల్లాడి స్వామినాయుడు, మున్సిపల్ విప్ నల్లా స్వామి, ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యులు అధికారి జయ వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు, దున్నాల దుర్గ, యాళ్ల నాగ సతీష్, నల్లా శ్రీదేవీపార్వతి, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి – ముమ్మిడివరం

విధినిర్వహణలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణల నేపథ్యంలో శాఖపరమైన విచారణ నిర్వహించి నగర పంచాయతీ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్‌చేస్తూ గురువారం ప్రభుత్వ ఉత్తర్వులు అందినట్లు నగర పంచాయతీ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నగర పంచాయతీకి ఉద్యోగోన్నతిపై సీనియర్ అసిస్టెంట్‌గా వచ్చిన ఎం.వినోద్‌కుమార్ నగర పంచాయతీ కార్యాలయంలో పింఛన్లలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపణలతో పాటు గతంలో కృష్ణాజిల్లా పెడన మున్సిపాలిటీలో పనిచేస్తున్న సమయంలో మున్సిపాలిటీకి రావాల్సిన అభివృద్ధి నిధులు 10 శాతం భూమి బిల్లులు వసూళ్ళ చేయుటలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణల నేపథ్యంలో మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ విచారణ నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీంతో శాఖాపరమైన చర్యల్లో భాగంగా సదరు ఉద్యోగిని సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు అందాయని నగర పంచాయతీ అధికారులు తెలిపారు.

రత్తాలు మృతికి సంతాపం

ప్రజాశక్తి – ఆత్రేయపురం

మండల పరిధిలోని రాజవరం గ్రామానికి చెందిన రావిపాటి రత్తాలు (85) గురువారం మృతి చెందారు. తన మరణానంతరం తన కళ్లను దానం చేయాలని ముందుగానే కుటుంబ సభ్యులకు తెలపడంతో రాజమహేంద్రవరం గౌతమీ నేత్రాలయానికి సమాచారం అందించారు. వారు వచ్చి రత్తాలు కంటిలోని కార్నియాలను సేకరించి తీసువెళ్లారు. ఆమె మృతికి సర్పంచ్ కోమలి సత్యనారాయణ, ఎఎంసి చైర్మన్ వేగేసి చంద్రరాజు, ఎంపిపి వాలకపూడి వెంకట కృష్ణారావు, టిడిపి మండలాధ్యక్షులు ముళ్లపూడి భాస్కరరావు సంతాపం తెలిపారు.

కళాశాలలో డ్రైవింగ్ మేళా

ప్రజాశక్తి – ముమ్మిడివరం

రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అమలాపురం మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ బోగేంద్ర అన్నారు. గురువారం అనాతరం ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎల్‌ఎల్‌ఆర్ డ్రైవింగ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలన్నారు. యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లను సులభతరం చేసేందుకు ఎల్‌ఎల్‌ఆర్ మేళాలను ఏర్పాటుచేస్తుందని చెప్పారు. ఈ మేళాలో 150 మంది ఎల్‌ఎల్‌ఆర్‌కు ధరఖాస్తు చేసుకోగా వీరికి 30 రోజులు అనంతరం పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్‌లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ కళాజ్యోతి, కళాశాల ప్రిన్సిపల్ యేడిద వీరభద్రరావు, ట్రెజరర్ కల్వకొలను తాతాజీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

16వ రోజుకు రిలే నిరాహారదీక్ష



రిలే నిరాహార దీక్షల్లో బాధితులు

ప్రజాశక్తి – అల్లవరం

ఓడలరేవు గ్రామపంచాయతీ వద్ద ఒఎన్‌జిసి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా చేస్తున్న రిలే నిరాహారదీక్ష గురువారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. మహిళలు, యువత అధిక సంఖ్యలో 16 రోజుల నుంచి దీక్షలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంద్రేగుల వెంకటలక్ష్మి, కోలా వరలక్ష్మి, చిలకలపూడి నాగరత్నం, నల్లి మంగాదేవి, సోమాని వెంకటరత్నం, వీనవిల్లి నరసింహులు, పెమ్మాడి ఆనందరాజు, తాడి మధుబాబు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆహార కమిషన్ తనిఖీలు

ప్రజాశక్తి – ముమ్మిడివరం

ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం, పంచదార, ఐసిడిఎస్ ద్వారా పంపిణీ చేస్తున్న కందిపప్పు, వంటనూనెలతో పాటు, చంద్రన్న కానుకలను ఆంధ్రప్రదేశ్ ఆహారకమిషన్ సభ్యులు నాగాబత్తుల శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. మండలంలోని పలు డిపోలవద్ద స్టాక్‌పాయింట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సామగ్రిని నాణ్యతా ప్రమాణాల మేరకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఒ సత్యానందరావు, ఎంఎస్‌ఒ టి.శ్రీనివాసరావు, అమలాపురం ఎంఎస్‌ఒ ఎ.భాస్కరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు సిగ్గుచేటు

ప్రజాశక్తి – అమలాపురం

దేశంలో దళితులపై దాడులు, కుల వివక్ష కొనసాగడం సిగ్గుచేటని సిపిఐ అమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.సత్తిబాబు అన్నారు. అమలాపురంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఐసిటియుసి–ఇయు కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అమలాపురం, అల్లవరం, ఉప్పలగుప్తం మండల కార్యదర్శులు కామిరెడ్డి చంద్రరావు, చింతపల్లి సత్యనారాయణ, కుడుపూడి సత్యనారాయణ, దుర్గారావు, కృష్ణ,సత్తిబాబు, సత్తిరాజు, నిమ్మకాయల సురేష్, అడ్డాల సురేష్ పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి – ముమ్మిడివరం

విధినిర్వహణలో అంకితభావంతో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ఇంజినీరింగ్ అధికారి ఉండవల్లి రామకృష్ణ ఉద్యోగ విరమణ సభలో పాల్గొని రామకృష్ణ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాంబాబు, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

కాకినాడలో ఇటీవల జరిగిన 45వ జవహర్‌లాల్‌నెహ్రూ సైన్స్, మ్యాథ్స్, పర్యావరణ ప్రదర్శనలో మండలం నుంచి సరస్వతి విద్యాలయ ప్రాథమిక హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతికుమారి, డైరెక్టర్ ఎస్.వేణుగోపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఫుడ్ సెక్యూరిటీ విభాగం నుంచి తృతీయ స్థానం సాధించినట్లు వారు తెలిపారు. ప్రతిభ విద్యార్థులను అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, ఎంపిపి శిరంగు సత్తిరాజు, జెడ్‌పిటిసి సభ్యులు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, భీమనపల్లి సర్పంచ్ ఆకేటి అనంతలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు జంపన పావని, నోడల్ అధికారి సిహెచ్.శ్రీనివాసులు, ఎంపిడిఒ జెఎల్ఎన్.దీక్షితులు, ఎంఇఒ ఎ.మంగాపతిరావు, హైస్కూల్ హెచ్ఎం ఎస్.సత్య కృష్ణ పాల్గొన్నారు.

'గ్యాస్ ప్రమాద బాధితులను ఆదుకుంటాం'

ప్రజాశక్తి – రావులపాలెం

ఈతకోటలో గ్యాస్ సిలిండర్ లీకైన ప్రమాదంలో మృతి చెందిన, చికిత్స పొందుతున్న వారి కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని, వారికి నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు తెలిపారు. బాధిత కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించారు. అనంతరం గ్రామ సచివాలయంలో గ్యాస్ ఏజన్సీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంఘటనపై వారి వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాసాబత్తుల సుమతీ ఆనందరావు, నందం వీర వెంకట సత్యనారాయణ, ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ పీడీ

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

ప్రభుత్వం మంజూరు లేకుండా 2014 తరువాత నిర్మించుకున్న ఇళ్లను హౌసింగ్ పీడీ జివి.ప్రసాద్, ఇఇ బి.సుధాకర్ పట్నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 తరువాత మంజూరు లేకుండా నిర్మించుకున్న గృహాలకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసేందుకు సుముఖంగా ఉండడంతో ఇళ్లునిర్మించుకున్న లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇఇ ఐ.రామచంద్రరావు, ఎఇ జెవి.సత్యనారాయణ, వర్క్ ఇనెస్పెక్టర్ ఎస్‌వైవి.రమణ ఉన్నారు.

ఎరుపెక్కిన గోదావరి తీరం

రాజమహేంద్రవరం గోదావరి తీరం గురువారం అరుణకాంతులతో విరజిమ్మింది. ఎర్రజెండాల రెపరెపలతో పేదలు, కార్మికులు, కర్షకులు, గిరిజనులు కదం తొక్కారు. ప్రజల పొట్టలు కొట్టే ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అగ్రభాగాన గిరిజనుల కొమ్ము డ్యాన్స్, ప్రజానాట్యమండలి కళాకారులు డప్పుల విన్యాసం చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన బహిరంగ సభలో నేతల ప్రసంగాలు కార్యకర్తలను ఉత్తేజపర్చాయి. ప్రదర్శన, బహిరంగ సభల్లో కొన్ని ఘట్టాల దృశ్యమాలిక ఇదీ..



గోదావరి తీరాన కార్మికులు, కర్షకులు



దప్పువాయిస్తున్న టి.ఎస్.ప్రకాష్



ఉర్రూతలూగిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు



కొమ్ముడోలు నృత్య కళాకారులు



దప్పు వాయిద్యానికి యువకుల స్టెప్పులు





మేము సైతం ఎర్రబాట...



కోయి నృత్యంలో గిరిజనులు



మహాసభకు హాజరైన కార్యకర్తలు

ప్రభుత్వాలవి రైతు వ్యతిరేక విధానాలు



ప్రభుత్వ విధానాలు రైతుకు అనుకూలంగా లేవు. వ్యతిరేకంగా ఉన్నాయి. రైతును ఆదుకునే చర్యలు ప్రభుత్వం చేపట్టలేదు. బోర్లు వేయడం లేదు. ముంపు ప్రాంతాల్లో ఏ విధమైన అభివృద్ధి చేయడం లేదు. వాగులున్నా చెక్‌డ్యామ్‌లు లేక వ్యవసాయం గిట్టక రైతులు ఆందోళన చెందుతున్నారు. ముంపు ప్రాంతాల్లో రైతులకు ప్యాకేజీల విషయంలోనూ అన్యాయం జరిగే పరిస్థితి కనిపిస్తుంది. ముంపు మండలాల పరిస్థితి మరీ దారుణం. నాయకులు ఇచ్చే ప్రసంగాలు ప్రేరణ కలిగిస్తాయి.

పి.రామయ్య, గిరిజన రైతు, బొజ్జరాయగూడెం, కూనవరం

కూలి రేట్లు పెరిగాయి



ప్రధానంగా వెదురు, ఇతర వృక్షాలపై ఆధారపడి జీవించే గిరిజనులకు గతంలో అంతంతమాత్రంగానే కూలి డబ్బులు చెల్లించేవారు. సిపిఎం తమకు అండగా నిలిచి పోరాడడంవల్ల కూలిరేట్లు బాగా పెరిగాయి. పెరిగిన కూలిరేట్లతో తాము కొంత వరకు మెరుగైన జీవనం సాగిస్తున్నాం.

కనుముల లక్ష్మణ్, వెదురు కూలి, తులసిపాకలు, చింతూరు

దళారుల బెడద తగ్గింది



నిర్ణీత కూలి రేట్లు లేకుండా దళారులు మాతో వెట్టిచాకిరి చేయించి శ్రమను దోచేశారు. దళారుల దోపిడీ నుంచి సిపిఎం మమ్మల్ని విముక్తులను చేసింది. సిపిఎం అండగా ఉండి పోరాటాలు చేయడం వల్లే మనలో చైతన్యం వచ్చింది. ప్రజా ఉద్యమాల ద్వారా దళారులను తమ ప్రాంతం నుంచి వెళ్లగొట్టేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలను చేస్తాం. సిపిఎం మాకు అండగా ఉంటున్నందుకు కృతజ్ఞతలు.

చవలం భద్రయ్య, చింతూరు

నాణ్యత పెంచాలి

మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేస్తున్న సరుకుల్లో నాణ్యత పెరగాలి. దీనిపై ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యాన ఉద్యమాలు ఉధృతంగా చేశాం. ఐటిడిఎ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం. రాబోయే రోజుల్లో నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి.

రుచ్చం పైడమ్మ, మధ్యాహ్న భోజన పథక కార్మికురాలు, చింతూరు

కార్మికులకు అండగా సిపిఎం



సంఘటిత, అసంఘటిత కార్మికులకు సిపిఎం అండగా పోరాడుతుంది. సిపిఎం అనుబంధ సంస్థ అయిన సిఐటియు ప్రజాపోరాటాల వల్ల కార్మికుల వేతనాలు పెరిగాయి. కార్మికులకు కావాల్సిన కనీస సౌకర్యాలతో పాటు హక్కులు సాధించుకోగలిగాం. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాల ద్వారా కార్మిక రంగాన్ని పటిష్టం చేస్తాం.

జి.సాయిబాబా, పేపర్‌మిల్లు కార్మికుడు, కడియం

సిపిఎంతోనే సాధ్యం



కడియం, రాజమహేంద్రవరం పేపర్‌మిల్లులో పనిచేస్తున్న దినసరి కార్మికులకు ఉద్యోగ భద్రత సిపిఎంతోనే సాధ్యమవుతుంది. గతంలో దినసరి వేతనాలపై పనిచేసిన కార్మికులను సంఘటితంచేసి ఐక్య ఉద్యమాల ద్వారా రెగ్యులర్ పొందగలిగాం. రాబోయే రోజుల్లో కార్మికులకు మరిన్ని సౌకర్యాల సాధనకు సిపిఎం సహాయ సహకారాలతో ఉద్యమిస్తాం.

పి.విద్యాసాగర్, సిఐటియు ఉపాధ్యక్షులు

ఉపాధి పనుల్లో అక్రమాలు తగ్గాయి

ప్రభుత్వం నిర్ణయించిన ఉపాధి కూలీరేట్లు సక్రమంగా అందేవి కావు. సిపిఎం నేతల సహాయ సహకారాలతో ప్రజాపోరాటం చేసి ఉపాధి పనుల్లో అక్రమాలను అరికట్టగలిగాం. ఎప్పటికప్పుడు చేసిన పనికే ఫలితాన్ని లెక్క చూసుకుంటూ అవసరమైతే సిపిఎం నేతల సలహాలతో ఉద్యమించాం. ఫలితంగా ఉపాధి పనులకు సరైన గిట్టుబాటు వస్తుంది. ముస్ముందు మరింత పోరాటాలు చేస్తాం. ఉపాధి పనులతో గిరిజనుల శ్రమదోపిడీని అడ్డుకుంటాం.

కుంజే చంద్రన్న, గిరిజన ఉపాధి కూలి, మారేడుమిల్లి

సభలతో పోరాట స్ఫూర్తి



ప్రభుత్వం ఇ చ ే చ పారితోషకం సక్రమంగా అందడం లేదు. ఐదేళ్లుగా యూనిఫాం లేదు. 104కు సంబంధించిన డబ్బులు ఇవ్వడంలేదు. ఐదేళ్లుగా టిబి డ్రగ్స్ డబ్బులు రాలేదు. రెండేళ్ల నుంచి రక్తపూతలకు సంబంధించిన సొమ్ము రావడం లేదు. సమస్యల పరిష్కారానికి ఐటిడిఎ, కలక్టరేట్ ముట్టడి, చలో విజయవాడ, చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహించాం. ప్రభుత్వం సమస్యను పరిష్కరించడం లేదు. మహాసభల ద్వారా పోరాటస్ఫూర్తి కలుగుతుంది. ప్రభుత్వం నుంచి మనహక్కుల కోసం ఎలా పోరాడాలి అనే దానిపై పార్టీ బాధ్యులు తెలియజేస్తారు.

పి.పద్మావతి, ఆశావర్కరు, రంపగ్రామం, రంపచోడవరం




కోటిపల్లి బస్టాండ్ వద్ద ప్రదర్శన



ప్రదర్శన అగ్రభాగాన అందరినీ ఆకట్టుకున్న గిరిజనుల నృత్యం

ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



ఆరు నెలల బిల్లులకు రెండు నెలల బిల్లే వచ్చింది. ఇంకా నాలుగు నెలల బిల్లులు రావాలి. ఒక్కొక్క విద్యార్థికి రూ.4.13 పైసలు ఇస్తున్నారు. రూ.5కు ఒక టీ రావడం లేదు. 100 గ్రాములు బియ్యం, గుడ్డు ఇస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే సొమ్ములో గ్యాస్, నూనె, పప్పు. కూరగాయలతో భోజనం అందించడం చాలా కష్టసాధ్యంగా ఉంది. అప్పులు చేసి విద్యార్థులకు పెట్టినా నెలనెలా బిల్లులు రావు. అప్పులు చేసి రోడ్డున పడుతున్నాం. నిలదీసి అడిగితే మానేయ్‌మంటున్నారు. 16 ఏళ్లుగా దీనినే నమ్ముకుని జీవిస్తున్నాను. మానేయమంటే ఏ పనిచేసుకుని బతకాలి. కలక్టరేట్ దగ్గర ధర్నాలు చేశాం. చలో విజయవాడకు వెళ్లాం. ఎంఇఒ, డిఇఒ, కార్యాలయాల దగ్గర ఆందోళన చేశాం. అయినా ఫలితం లేదు. జీతం నెలకు రూ.1000 ఇస్తామని, రూ.750 ఇస్తున్నారు. ప్రజాపోరాటాలతోనే సమస్యల పరిష్కారమౌతాయి. ఆ దిశగా అడుగులు వేస్తున్నాం.

బి.లక్ష్మి, మిడ్డేమీల్ కార్మికురాలు, ఎర్రకొండ, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్

సిపిఎంతోనే నష్టపరిహారం వచ్చింది

వరి, జొన్న, పెసలు వంటి వ్యవసాయసాగుకు గతంలో ఎన్నడూ ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించలేదు. ప్రజాఉద్యమాల ద్వారా పాలకులకు వ్యతిరేకంగా పోరాటంచేసి నష్టపరిహారం సాధించుకున్నాం. సిపిఎం అండతో సాగులో వచ్చిననష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం పొందడంలో విజయం సాధించాం. సమిష్టి ఉద్యమాల ద్వారా మరిన్ని సాధించుకుంటాం. అందుకు సిపిఎం సహకారం మాకు ఎల్లప్పుడూ కావాలి.

కారెం చిన్నయ్య, గిరిజన రైతు, రంపచోడవరం.

వెదురు కూలి రూ.800కు పెరిగింది

ఏజెన్సీలో ప్రధానంగా వెదురు నరకడం ద్వారా ఉపాధి పొందే కూలీలకు సిపిఎం అండగా నిలిచింది. గతంలో చాలీచాలని కూలి చెల్లిస్తుండగా కూలిరేట్లు పెంచాలి. సిపిఎం పోరాట ఫలితంగా 100 కర్రలు నరికితే రూ.200 ఇచ్చేవారు. సిపిఎం పోరాట ఫలితంగా ఆ ధర ప్రస్తుతం రూ.800కు పెరిగింది. వెదురు కూలీలకు మేలు జరిగింది.

- కుంజా చుక్కయ్య, చింతూరు

కనీస వేతనాలు పెరగాలి



మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న తమకు కనీస వేతనాలు పెరగాలి. ఈ పథకం ప్రారంభంలో అంతంత మాత్రంగానే డబ్బులు చెల్లించేవారు. సిపిఎం నేతల సహకారంతో ఉద్యమించడం ద్వారా కొంతవరకు రేట్లు పెంచారు. ప్రస్తుత రేట్లతో చూస్తే పెంచిన డబ్బులు సరిపోవడం లేదు. వాటిని మరింత పెంచాలి. భవిష్యత్‌లో మధ్యాహ్న భోజన పథకం ధరల పెరుగుదలపై సిపిఎం సహకారంతో మరిన్ని ఉద్యమాలు చేస్తాం.

సోయ లక్ష్మి, మధ్యాహ్న భోజన పథక కార్మికురాలు, తులసిపాకలు

గిరిజన వ్యవసాయానికి ప్రోత్సాహం లేదు



ప్రభుత్వ విధానాలు బాగోలేదు. రైతులను దోచుకుంటున్నారు. రైతులకు రుణమాఫీ లేదు. గిరిజన వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పించడం లేదు. పంటకు గిట్టుబాటు ధరలేదు. ఒక్కో పంచాయతీలో రూ.70 నుంచి రూ.80 లక్షల చొప్పున మండలం మీద రూ.5 కోట్ల స్కామ్ జరిగింది. ఈ విషయంపై అధికారులను నిలదీసి పోరాటాలు చేశాం. ఇప్పటి వరకూ ఎంక్వయిరీ వేయలేదు. భవిష్యత్తు కార్యాక్రమాలకు ఈ మహాసభలు దిశానిర్దేశం చేస్తాయి.

జర్తా లక్ష్మయ్య, గిరిజనరైతు, ఉర్లాకులపాడు గ్రామం, రాజవొమ్మంగి

ప్రభుత్వ విధానాలు దారుణం



ప్రభుత్వ విధానాలు దారుణంగా ఉన్నాయి. రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. అపరాలకు మద్దతు ధరలేక రైతు చాలా నష్టపోయారు. ఏజన్సీ ప్రాంతాల్లో మార్కెట్ యార్డుల అవసరం ఎంతైనా ఉంది. దళారులు చేతిలో గిరిజన రైతులు మోసపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రాయతీలు క్షేత్రస్థాయిలో గిరిజనులకు అందడం లేదు. పంటకు మద్దత్తు ధర కల్పించాలని, మార్కెట్ యార్డులు పెట్టాలని, డిమాండ్ చేస్తూ పోరాటాలు చేస్తూనే ఉన్నాం. ఉత్తేజంగా పోరాటాల్లో పాల్గొనేందుకు ఈ మహాసభలు ఉపయోగపడతాయి. న్యాయమైన పోరాటాలకు ఇటువంటి సభలు ఊపునిస్తాయి.

పాయం సీతారామయ్య, గిరిజన రైతు, కూటూరు, కూనవరం

అంగవాడీ కేంద్రాలను పంచాయతీకి అప్పగించడం వల్లే ఇబ్బందులు



అంగన్‌వాడీ సెంటర్లను పంచాయతీలకు అప్పచెప్పడం వల్ల చేసేపనికి ఇబ్బంది కలుగుతోంది. వాళ్లు ఏమిచెబితే ఆ పనిని చేయాల్సి వస్తోంది. పనిభారం పెరుగుతోంది. ఆహారం స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడం సరికాదు. ఉద్యోగ భద్రత లేదు. ఐటిడిఎ 15 రోజులు రిలేనిరాహార దీక్షలు చేశాం. ఇచ్చే అరకొర రూ.7,500 వేతన రెండు నెలలుగా బకాయి ఉంది. మండల కేంద్రాల్లో సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు నిర్వహిస్తూనే ఉన్నాం. హక్కుల సాధనకు మహాసభలు ప్రేరణ.

కె.బేబిరాణి, అంగన్‌వాడీ వర్కర్, కడియం, రాజమహేంద్రవరం రూరల్

ప్రభుత్వ పథకాల సద్వినియోగంతో అభివృద్ధి



సాధికార మిత్ర కార్డులను అందిస్తున్న సబ్‌కలెక్టర్

ప్రజాశక్తి - గోకవరం

రాష్ట్రంలోని ప్రజలు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ అన్నారు. గురువారం గోకవరం మండలం తంటికొండ గ్రామంలో గ్రామసర్పంచ్ మల్ల శారదసత్య నారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సాయికాంత్ వర్మ పాల్గొని మాట్లాడారు. తొలుత విద్యార్థులతో నృత్య సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. 23 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, 432 మందికి ఎన్‌ఆర్‌జిఎస్ జాబ్‌కార్డులు, చంద్రన్నసంక్రాంతి కానుకలు అందించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, అన్నప్రాసన చేశారు. అనంతరం ఒడిఎఫ్‌లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జన్మభూమి ఇన్‌చార్జి ఎస్‌సి కార్పొరేషన్ అధికారి దేవిడ్‌రాజు, గోకవరం మండల జన్మభూమి ప్రత్యేకాధికారి కె.చిట్టిబాబు, తహశీల్దార్ పివి.గోపాలకృష్ణ, ఎంపిడిఒ ఎంవి.రమణారావు, జెడ్‌పిటిసి సభ్యులు బోసుబాబు, దేవస్థానం కమిటీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, బదిరెడ్డి బాబి, హౌసింగ్ ఎఇ తాతరావు, పిఆర్‌జెఇ ఉమాశంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ సుబ్బలక్ష్మి, ఆర్‌అండ్‌బి డిఇ విజిఆర్ నాయుడు, ఎపిఒ కృష్ణంరాజు, వెలుగు ఇన్‌చార్జి ఎపిఎం నాగార్జున, ఐసిడిఎస్ సూపర్ వైజర్ హిమాశ్రీ, ఎఒ పద్మలత పాల్గొన్నారు.

తంటికొండ గ్రామంలో తాగునీరు, ఇళ్ళస్థలాలు, నూతన గృహాలు, రేషన్‌కార్డులు, వితంతు వికలాంగ ఫించన్లపైన సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మకు వినతిపత్రాన్ని అందించారు.

రాజమహేంద్రవరం : స్థానిక 23, 25, 30, 32, 31, 24, 29, 33 డివిజన్‌లలో సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, మేయర్ పంతం రజనీశేషసాయి, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, ఆదిరెడ్డి వాసు, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ సూరంపూడి శ్రీహరి, పోలాకి పరమేష్, తెలుగు మహిళ నాయకురాలు మాలే విజయలక్ష్మి, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

కాట్రేనికోన : జన్మభూమి-మాఊరు కార్యక్రమం పల్లం, సిర్రయానం గ్రామాల్లో ఆయా సర్పంచులు దండుప్రోలు బి.బాగిర్తమ్మ సత్యం, ఎ.నరశింహమూర్తి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెడ్‌పిటిసి నాగిడి నాగేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారిణి డిఎఫ్ఒ ప్రసూన్న, తహశీల్దార్ రమేష్, ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైసిపి వికలాంగుల సెల్ అధ్యక్షునిగా రాఘవులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైసిపి నగర వికలాంగుల సెల్ అధ్యక్షులుగా దొడ్డా రాఘవులు నియమితులయ్యారు. సిటీ కో-ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు నియామకపత్రాన్ని రాఘవులుకు గురువారం అందించారు. ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం పార్టీ తరపున పోరాడాలన్నారు. పార్టీ పటిష్టతకు జగన్ నాయకత్వంలో పార్టీకి కష్టపడి పనిచేస్తామని, త్వరలోనే పూర్తిస్థాయి దివ్యాంగులసెల్ కమిటీని వేస్తామని రాఘవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, పెంకే సురేష్, అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, వాకచర్ల కృష్ణ, కాటం రజనీకాత్, మార్తి నాగేశ్వరరావు, గుదే రఘునరేష్, కుక్క తాతబ్బాయి, నీలం గణపతి, కోటరెడ్డి, మోహిద్దీన్ పిచ్చాయ్, సునిల్ పాల్గొన్నారు.

ఐడిఎ రాజమహేంద్రవరం అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



రమేష్

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం అధ్యక్షునిగా యశోద దంత వైద్యులు తిర్నాతి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక హోటల్‌లో నిర్వహించిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సమావేశంలో గన్ని భాస్కరరావు ముఖ్య అతిథిగా, బదిరెడ్డి రామారావు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకరరాజును ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, సెక్రటరీ పోలిశెట్టి నవీన్, దంత వైద్యులు చాంగ్, కనకం ప్రకాష్, కొండా మురళి, నవీన్ పాల్గొన్నారు.

ఆపన్నులను ఆదుకోవడం అందరి బాధ్యత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆపన్నులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ న్యాయవాది యంగ్ అడ్వకేట్స్ సేవింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొందేశి శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా 19వ డివిజన్ కార్పొరేటర్ గొందేశి మాధవీలత, పార్టీ నాయకులు గొందేశి హరనాథ్ ఆధ్వర్యంలో లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్నమాంబ ఆలయ చైర్మన్ శాంతారామ్, సభ్యులు పిలకా వెంకట రమణారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు గిన్ని సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కన్నారెడ్డి, జి.సత్యనారాయణరెడ్డి, ఎ.లక్ష్మణరావు, గనిరాజు, దుర్గారెడ్డి, బబ్బి, శేషు, చిట్టిమాని సత్తిబాబు, మల్లిపూడి వీరన్న, పూడి ప్రకాష్ పాల్గొన్నారు. గొందేశి శ్రీనివాసులరెడ్డికి స్వర్ణాంధ్ర నిర్వాహకులు గుబ్బల రాంబాబు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పొదుపులో మొదటి ప్రాధాన్యత జీవిత బీమాకే

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రతి వ్యక్తి తన సంపాదనలో మొదటి ప్రాధాన్యత జీవిత బీమా పొదుపుకి ఇవ్వాలని, తద్వారా తన తదనంతరం కుటుంబ సభ్యుల జీవితం సక్రమంగా నడవడానికి, ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయవచ్చని రాజమహేంద్రవరం ఇన్సూరెన్స్ ఇనిస్టిట్యూట్ కార్యదర్శి ఎం.కోదండరామ్ తెలిపారు. దానవాయిపేటలోని అద్దేపల్లి మహాలక్ష్మి దేవి బిఇడి కాలేజీలో, ప్రిన్సిపల్ జి.అంజయ్య అధ్యక్షతన బీమా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అధికారి సి.తాతారావు, రాజమండ్రి ఇనిస్టిట్యూట్ కార్యదర్శి ఎం.కోదండరామ్, ఎల్ఐసి అధికారి సి.తాతారావు పాల్గొన్నారు.

బాలబాలాజీ హుండీ ఆదాయం రూ.18.29 లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ దేవస్థానం హుండీ ఆదాయం 47 రోజులకు రూ.18.29లక్షలు వచ్చినటు ఆలయ అధికారి పి.బాబురావు తెలిపారు. కాకినాడ ఎంఎస్ఎన్ చార్జీస్, ఇఒ బళ్ల నీలకంఠం, 115 గ్రామాల వెండి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంతు సూర్యభాస్కరరావు, లక్ష్మీసరస్వతి, పిఎసిఎస్ అధ్యక్షులు కామిశెట్టి వీరన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

'అసమగ్రంగా మౌజన్ హత్యకేసు విచారణ'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

లాలాచెరువులోని ఓ ప్రార్థనామంత్రి మౌజన్ హత్యకేసు విచారణ నిష్పాక్షికంగా జరిగినట్లుగా కన్పించడం లేదని అమలాపురం పార్లమెంట్ మాజీ సభ్యులు జివి.హర్షకుమార్ అన్నారు. రాజీవ్‌గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ మౌజన్ హత్యకేసులో పోలీసులు ప్రవేశపెట్టిన మణిరత్నంను చూస్తుంటే అతనే ఈ కేసులో నిందితుడని నమ్మలేకపోతున్నామన్నారు. ఎవరినో తీసుకువచ్చి నిందితుడిగా చూపించే ప్రయత్నం చేస్తుననట్లుగా కన్పిస్తుందన్నారు. పోలీసులు కేసు విచారణ పూర్తిచేయకుండానే ముఖ్యమంత్రి స్థాయిలో ఈ కేసు వివరాలను లీక్ ఇవ్వడంబట్టి చూస్తే పైస్థాయిలోనే ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం జరిగినట్లు కన్పిస్తుందన్నారు. ఇప్పటికైనా నిష్పక్షంగా విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జివి.శ్రీరాజ్, వరిగటి కిరణ్ పాల్గొన్నారు.

ఆక్వా సాగుకు వ్యతిరేకంగా రిలే దీక్షలు



రిలే దీక్షలు చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - కాట్రేనికోన

యానాంలో అనుమతులు లేకుండా చేపట్టిన ఆక్వాసాగును నిలిపివేయాలని చెయ్యేరు శివారు జల్లగుంట గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. 11 నెలల నుంచి అక్రమ ఆక్వాసాగుపై తమ గ్రామం తరపున అనేక రూపాల్లో పోరాటాలు చేశామని వారు తెలిపారు. దీనిపై మండల అధికారులను, జిల్లా కలెక్టరును అశ్రయించినప్పటికీ ఫలితం లేదన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టును ఆశ్రయించామని వారు తెలిపారు. అక్రమ ఆక్వాసాగును నిలిపివేయాలన్న హైకోరు ఆదేశాలను తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి అక్రమ ఆక్వాసాగును అరికట్టి తమ గ్రామాలను కాపాడాలని కోరుతున్నారు. ఈ దీక్షల్లో ఉచ్చిలి వీరనారాయణ, ఎన్.కుంటుంబరావు, ఎం.భీముడు, సిహెచ్.నరేష్, కెకె.రక్షణ్, ఎం.సత్యనారాయణ, యు.రామకృష్ణ, డి.సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస్, వి.బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చెంచులగరువులో వైసిపి పల్లెనిద్ర

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన శివారు చెంచెలగరువు గ్రామంలో వైసిపి ఆధ్వర్యంలో గురువారం రాత్రి రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పితాని బాలకృష్ణ పాల్గొని ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆకాశం సత్యనారాయణమూర్తి, పాలెపు ధర్మారావు, నల్లా నరశింహమూర్తి, కాశి హనుమంతురావు, చంద్రనాగరత్నం, అక్కల శివరాం, వామనమూర్తి, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

6న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవాసంస్థ వార్షికోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



కరపత్రం ఆవిష్కరణ

స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక సేవలు అందించడంలో రెండు దశాబ్దాలు పూర్తిచేసుకుంది. ఈనెల 6వ తేదీన 20వ వార్షికోత్సవ వేడుకను స్థానిక లాలాచెరువు వద్ద ఉన్న స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం వద్ద ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం సమావేశపు హాలులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్వర్ణాంధ్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. సమాజంలోని వృద్ధులు, అనాథలు, యాచకులకు ఉచిత మధ్యాహ్నం అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించి, దాన్ని వృద్ధాశ్రమంగా అభివృద్ధి పరిచామన్నారు. ప్రతిరోజు 300 మందికి స్వర్ణాంధ్ర ద్వారా భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర సేవలను మరింత విస్తృత పరిచి మహిళలు వారి కాళ్లపై నిలబడేవిధంగా కుట్టుశిక్షణ అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఐదువేల మందికి కుట్టు శిక్షణ ఇచ్చామన్నారు. షీడ్రైవ్ ద్వారా మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నామన్నారు. స్కూల్ బయట పిల్లలను స్కూళ్ళల్లో చేర్చడంతో పాటు వారికి సాయంత్రం పూట ట్యూషన్ సదుపాయం కల్పిస్తున్నామని, విద్యా ఉపకరణాలు అందిస్తున్నామన్నారు. వాల్ ఆఫ్ హ్యాపినెస్ పేరుతో పాతదుస్తులను సేకరించి, అవసరమైన వారికి అందిస్తున్నామన్నారు. ఈనెల 11నుంచి 15 వరకు పుష్కరఘాట్‌లో హాల్‌ఆఫ్ హ్యాపినెస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపి రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్, భవానీ ఛారిటబుల్ ట్రస్ట్‌ల సహకారంతో అనేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వర్ణాంధ్ర అధ్యక్షులు రుంకాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా సేవలు అందించాలన్న లక్ష్యంతోనే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సంస్థ ఏర్పడిందన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ డిఎస్‌పి రాజగోపాల్, అనూప్‌జైన్, బొప్పన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు రైల్వే జిఎంతో ఎంపీ భేటీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మాగంటి మురళీమోహన్ శుక్రవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను వివిధ అంశాలపై చర్చించుటకు సమావేశము అవుతారని ఎంపీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. పార్లమెంట్ సభ్యులు ఉదయం 11.50 గంటలకు జనరల్ మేనేజర్‌ను కలిసి వివిధ అంశాలను గురించి వినతి పత్రాన్ని అందిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంట లకు రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ తూర్పు వైపు ఉన్న రైల్వే పాఠశాలకు ఒఎన్‌జిసి సిఎస్ఆర్ ఫండ్స్ కింద రూ.2.50 లక్షలతో సమా కుర్చిన 10 కంప్యూటర్‌లను మురళీమోహన్ పాఠశాల యాజమాన్యనికి అందిస్తారు. అదే పాఠశాలలో నిర్మించిన గార్డెనింగ్ ప్రారంభిస్తారు.

ఒడిఎఫ్ ర్యాలీ

ప్రజాశక్తి - గోకవరం

5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఒడిఎఫ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరావు ఆధ్వర్యంలో చెంబు సచ్చింది ఆత్మగౌరవం బ్రతికింది అనే నినాదాలతో చెంబు యాత్రను నిర్వహించి చెంబును గ్రామశివారులో పాతిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి అరుణకుమారి శివరామకృష్ణ, ఒడిఎఫ్ ఇన్‌ఛార్జి జి.ఆంజనేయులు, జి.సుబ్బారావు, ఎం.వీరకుమారి, పంచాయతీ కార్యదర్శి ఎం.హనుమంతురావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గణితోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా ప్రతిభ ఎడ్యుకేర్ విద్యాసంస్థ గణితోత్సవం నిర్వహించింది. గణిత పాఠ్యాంశాలలోని అంశాలను విద్యార్థులతో యాక్టివిటీస్ తయారు చేయించి వాటిని స్థానిక కొంతమూరులోని మనీషా పంక్షన్ హాలులో ప్రదర్శనకు ఉంచారు. మూడు రోజులు పాటు విద్యార్థులు కష్టపడి తయారు చేయించిన అంశాలను ఈ ప్రదర్శనలో ఉంచారు. ప్రతిభ ఎడ్యుకేర్ మేథ్స్ డిపార్టుమెంట్ హెడ్ రాజేశ్వరరావు మాట్లాడుతు గణితం సులభతరంగా విద్యార్థులు అర్థం చేసుకొనే రీతిలో ఈ గణితోత్సవం నిర్వహించామని తెలిపారు.

ఎటిఎం మూత.. ఖాతాదారుల అవస్థలు

ప్రజాశక్తి-పెదపూడి

మండల కేంద్రంలోని పెదపూడిలోని ఎస్‌బిఐ ఎటిఎం. పెదపూడి గ్రామంలో సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం ఎస్‌బిఐ బ్రాంచిని ప్రారంభించారు. అప్పటికి పెదపూడిలో గాని, చుట్టుప్రక్కల గ్రామాలలో గాని బ్యాంకులు లేకపోవడంతో సుమారు 8 గ్రామాల ప్రజలు ఈ బ్రాంచిలో ఖాతాదారులు, డిపాజిట్‌దారులుగా ఉండి తమ లావాదేవీలు కొనసాగిస్తున్నారు.

రైతులే ఎక్కువ ఖాతాదారులు

పెదపూడి మండలం పూర్తిగా వ్యవసాయ ఆధారిత మండలం. రైతులు, రైతు కూలీలు ఈ బ్యాంకుల్లో ఖాతాదారులు. నిత్యం ఆర్థిక లావాదేవీలతో ఈ బ్యాంకు రద్దీగా ఉంటుంది. డ్వాక్రా సంఘాలు కూడా తమ ఖాతాలను, ఆర్థిక లావాదేవీలు కొనసాగించడంతో నిత్యం మరీ రద్దీగా ఉంటుంది. దీనికితోడు నగదు డిపాజిట్, విత్ డ్రాకు కౌంటర్లు పరిమితంగా ఉండడంతో నగదు డిపాజిట్ చేయాలన్నా, విత్ డ్రా చేయాలన్నా గంటల తరబడి లైన్‌లో ఉండాల్సిన పరిస్థితి. ఏదైనా సందేహం వచ్చి సిబ్బందిని అడగ్గా కొద్ది మంది సిబ్బంది దురుసుగా సమాధానం చెబుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎటిఎం పని చేయక కార్డు ద్వారా నగదు తీసుకుందామని క్యూలో నిల బడి కౌంటర్ వద్దకు వెళ్లేసరికి కార్డుద్వారా తీసుకున్న నగ దుకు కూడా ఆధార్ కార్డు తెమ్మని చెబుతున్నారని, ఆ కార్డు లేకపోతే నగదు ఇవ్వడం లేదని ప్రజలు వాపో తున్నారు.

ఐదేళ్ల క్రితం ఎటిఎం ఏర్పాటు

బ్యాంకు రద్దీ దృష్ట్యా సుమారు ఐదేళ్ల క్రితం నగదు తీసుకునేందుకు లైన్‌లో వేచి ఉండే అవసరం లేకుండా అధికారులు ఎటిఎంను ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు ఎంతో సంతోషించారు. తమ గ్రామానికి ఎస్‌బిఐ ఎటిఎంను ఏర్పాటు చేశారన్న ప్రజల ఆనందం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. కొద్ది కాలం ఎటిఎం బాగానే పనిచేసినా అదేం విచి[త్రమో కానీ బ్యాంకు సమయం పూర్తయిన గంట వరకూ ఎటిఎం పనిచేసి ఆ తరువాత పని చేయడం మా నేసేది. ఎటిఎం వచ్చింది బ్యాంకుకు నగదు తెచ్చు కునేం దుకు వెళ్లనవసరం లేదని అనుకున్న రైతులకు నిరాశే మిగిలింది. బ్యాంకులో ఎటిఎం పనిచేయకపోయినా ఎటిఎం కార్డు ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించ కపోయినా కార్డు తీసుకున్న పాపానికి సర్వీసు టాక్స్ కట్టాల్సి వస్తోందని ఖాతాదారులు వాపోతున్నారు. సుమారు రెండు నెలల క్రితం సాధారణ తనిఖీల్లో భాగంగా ఉన్నతాధికారులు పెదపూడి బ్రాంచికి వచ్చిన సందర్భంలో ఖాతాదారులు ఎటిఎం గురించి చెప్పడంతో నెల రోజులలో పూర్తిస్థాయిలో ఎటిఎం పనిచేసేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. నేటికీ సుమారు రెండు నెలలు గడిచినా పరిస్థితిలో మార్పులేదు.


మూతపడిన ఎస్‌బిఐ ఎటిఎం

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు అవగాహన

ప్రజాశక్తి - కాకినాడ

ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్. ఎస్. వలంటీర్లకు ప్రత్యేక శిబిరం కార్యక్రమాలపై అవగాహన నిర్వహిస్తామని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ కో-ఆర్డినేటర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీ జాతీయ సేవా పథకం విభాగం ఆదేశాల మేరకు అచ్చంపేట, బ్రహ్మానందపురం, కొప్పవరం గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ నెల 6 నుంచి 12వ తేదీ వరకూ వారం పాటు గ్రామాల్లో వివిధ ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. సత్య సూపర్ స్పెషాలిటీ దంత వైద్య నిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి కావలసిన విద్యా, వైద్య సేవా కార్యక్రమాలతోపాటు, సేంద్రీయ ఎరువులు, చెత్త నుంచి సంపద, ప్లాస్టిక్ వాడకం, మద్యపానం, ధూమపానం, స్త్రీ, శిశు సంరక్షణ, వయోజన విద్య వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమాలు నిర్వహించనున్న కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ బృందాన్ని విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.కృష్ణ దీపక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సి.సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.తేజేశ్వరరావు, ఎల్ దివాకరరావు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

జన్మభూమి సభలు విజయవంతం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లావ్యాప్తంగా రెండు రోజుల్లో 385 గ్రామసభలు విజయవంతం అయ్యాయని కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. 284 గ్రామ పంచాయతీలు, 101 పట్టణ వార్డుల్లో సభలు ప్రశాంతంగా జరిగాయన్నారు. సభల్లో 2609 మందికి రేషన్ కార్డులు, 5789 మందికి ఉపకార వేతనాలు, 239 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని తెలిపారు. చంద్రన్న బీమా ద్వారా రూ.9.10 కోట్లు, కార్మిక శాఖ ద్వారా 14993 మందికి రూ.4.05 కోట్ల ఉపకారవేతనం అందించామని చెప్పారు. 385 ఆరోగ్య శిబిరాలకు 16303 మంది హాజరయ్యారని వీరిలో 15713 మందికి మందులు పంపిణీ చేశామని చెప్పారు. 129 మందికి ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందించాలని గుర్తించామన్నారు. 297 పశువైద్య శిబిరాలు, అవగాహనా కార్యక్రమాలకు 39292 మంది హాజరయ్యారని, 6522 మంది ఆటలు, రంగోళి పోటీల్లో 5274 మంది సాహిత్య కార్యక్రమాలలోను పాల్గొన్నారని తెలిపారు. 2166 మందికి బహుమతులు అందించామని తెలిపారు. సభలలో మంత్రి ఎన్.చినరాజప్ప, శాసన మండలి వైస్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు పాల్గొన్నారని తెలిపారు. 65 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, 17 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని చెప్పారు.

కొరెగావ్ ఘటనపై దళితుల ధర్నా

ప్రజాశక్తి- తాళ్లరేవు

భీమ్ కొరెగావ్‌లో దళితులు జరుపుకుంటున్న సంస్మరణ సభలో సంఘ పరివార్ శక్తులు దళితులపై దాడి చేసి యువకుని హత్య చేసిన ఘటనపై బాధ్యులను కఠినంగా శిక్షించాలని తాళ్లరేవులో దళితసంఘ నాయకులు గురువారం ధర్నా చేశారు. తాళ్లరేవు తహశీల్దారు కార్యాలయం ఎదురుగా ఎండియు డబ్ల్యుఎ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు దడాల జగదీశ్వరరావు, నాయుకులు కాశి లక్ష్మణస్వామి మాట్లాడారు. 1818లో భీమ్‌కోరేగావ్‌లో బాజీరావ్ పీష్వాపై యుద్ధంలో మహర్ రెజిమెంట్ వీరోచితంగా పోరాడి గెలిచిందని చెప్పారు. ఆ యుద్ధంఓ వీరమరణం పొందిన 49 మంది మహర్ సైనికులకు సంస్మరణ సభ నిర్వహిస్తుండగా అఖిల భారత బ్రాహ్మణ సంఘ పరివార్ దళితులపై దాడి చేశాయని, ఈ దాడిలో ఒక దళిత యువకుడిని హత్య చేశారని చెప్పారు. ఇటువంటి శక్తులకు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి వత్తాసు పలుకుతున్నాయని తెలిపారు. దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు కార్యాలయ సూపరిండెంట్ కృష్ణకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం.తణుకురాజు, జక్కల ప్రసాదబాబు, దున్నా సత్యనారాయణ, రెడ్డి రెడ్డిబాబు, గోడి భాస్కరరావు, రేవు నాగేశ్వరరావు, వాకపల్లి చిరంజీవి, ఎన్.బాలకృష్ణ, కె.ఈశ్వరీబాయి, కె.మంగామణి, నల్లి ఈశ్వరరావు, పి.భైరవస్వామి, తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న దళిత నాయకులు

పలుచోట్ల జన్మభూమి సభలు

జిల్లాలో పలు ప్రాంతాల్లో జన్మభూమి సభలను గురువారం ఆర్భాటంగా నిర్వహించారు. పలు సంక్షేమ పథకాల్లో నమోదుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజాశక్తి- కాకినాడ

ఏటిమొగ ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ఆ ప్రాంత ప్రజలకు అండగా ఉంటానని కాకినాడ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం 14, 15, 16, 17, 18 డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రూ.10 కోట్లతో ఈ ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని చెప్పారు. ఏటిమొగకు ప్రధాన రహదారులు రెండు ఉన్నాయని, మరో రహదారి నిర్మాణానికి ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కాళా సత్తిబాబు, కార్పొరేటర్లు వనమాడి ఉమా శంకర్, పి.సత్తిబాబు, టిడిపి నగర అధ్యక్షులు సుంకర తిరుమల కుమార్, తహశీల్దారు జి.బాల సుబ్రహ్మణ్యం, నోడల్ అధికారి శామ్యూల్, అరదాడి శివ, వి.సత్తిబాబు పాల్గొన్నారు.

తాళ్లరేవు : ప్రభు త్వానికి ప్రజలకు వారిధిగా సాధికార మిత్రలు వ్యవహరిం చాలని ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి అన్నారు. గురువారం సుంకరపాలెం, లచ్చిపాలెం గ్రామాల్లో సర్పంచ్‌లు మోపూరి శ్రీనివాస కిరణ్, దాసరి సాంభమూర్తి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ మందాల గంగసూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఉపాధి హామీ ఎపిఒ రాయుడు గంగాభవాని, తహశీల్దారు, ఎల్ జోషప్, ఎంపిడిఒ చినబాబు పాల్గొన్నారు.

కాజులూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని జెడ్‌పిటిసి సభ్యుడు యాళ్ల సూర్యప్రకాశ్, ఎంపిపి ఎల్.కృష్ణారావు అన్నారు. గురువారం మండలంలోని చేదువాడ, ఒంటితాడి, నామవానిపాలెం, తనుమల్ల గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పోతురాజు, ఎంపిడిఒ నర్సారావు, సర్పంచ్‌లు పెంకే సత్యనారాయణమ్మ, పాలెపు రాంబాబు, కాంతారావు, ఎఒ మురళీధర్, స్థానిక నాయకులు యాళ్ల బాబు, భూపతిరాజు చిట్టిరాజు, జల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

సామర్లకోట : ప్రజా సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపట్టినట్టు మున్సిపల్ ఛైర్మన్ మన్యం పద్మావతి చెప్పారు. గురువారం 25, 26, 27, 2, 3 వార్డులలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, జిల్లా మానవహక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ, టిడిపి పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి కౌన్సిలర్లు బడుగు శ్రీకాంత్, సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు, లక్ష్మి బ్రమరాంబిక, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బ్రౌన్‌పేట ప్రాంత వాసులకు బహిరంగ మలవిసర్జన రహితం పై అవగాహన కల్పించారు. ప్లకార్డులతో ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఐ.శారద పాల్గొన్నారు.


కాకినాడ సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వనమాడి

కరపలో ఎంఎల్‌సి సూర్యారావు పర్యటన

ప్రజాశక్తి-కరప

ఉపాధ్యాయ ఎంఎల్‌సి రాము సూర్యారావు గురువారం కరప మండలంలో పర్యటించారు. ఆయన తొమ్మిది జెడ్పి హైస్కూల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. సమాజ సేవలో భాగంగా పేద విద్యార్థులు ఎవరైనా ఉంటే కుల, మతాలకు అతీతంగా తన సొంత ఖర్చులతో చదివిస్తానని,ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు. సిపిఎస్ రద్దుకు తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట యుటిఎఫ్ నాయకులు వడ్డి వెంకటేశ్వర రావు, బి.శ్రీనివాస రావు, పి.రాజాబాబు, సుదర్శన్ ఉన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేత

ప్రజాశక్తి - కాజులూరు

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని మండల వ్యవసాయాధికారి వి.మురళీధర్ తెలిపారు. గురువారం కాజులూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రైతులకు కావలిసిన ఛార్జింగ్ స్ప్రేయర్లు 50 శాతం రాయితీపై ఇస్తున్నామని రైతులకు కావలిసిన ఆయిల్ ఇంజన్లపై రూ.10 వేలు సబ్సిడీతో అందిస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైన రైతులు పాస్‌బుక్ జెరాక్స్, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, బ్యాంక్ ఎకౌంట్ జెరాక్స్ కాపీ, తమ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.

నేడు లయన్స్ ఆధ్వర్యాన ఎముకల పరీక్షలు

ప్రజాశక్తి-కరప

వేళంగిలోని శ్రీనివాస నర్సింగ్ హోంలో ఆవరణలో ఎముకల పటిష్టతపై బోన్ డెన్సిటీ మీటరుతో పరీక్షలు నిర్వహించనున్నట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.జానకి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు బయట చేయించుకుంటే రూ.2 వేలు ఖర్చవుతుందని చెప్పారు. ఈ పరీక్ష ఫార్మెడ్ కంపెనీ సౌజన్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఇళ్ల ఆదేష్, సెక్రటరీ కుంచే సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఉండూరులో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - సామర్లకోట

ఉండూరు పంచాయతీలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత అనే అంశంపై వార్డులో సభ్యులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల స్కూల్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సూమారు 20 మంది విద్యార్థులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది కెఆర్‌వి.లక్ష్మి, వి.సత్యనాగవేణి, విఎస్.ప్రభ, ఆర్.లేఖ, అంగన్‌వాడీ వర్కర్ వి.ఎస్తేరు రాణి, బి.విజయ లక్ష్మి, ఎస్.బాబి, కె.వరలక్ష్మి, ఎన్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

6న మంత్రి కళా వెంకట్రావు పర్యటన

ప్రజాశక్తి-కాజులూరు

ఈ నెల 6న విద్యుత్ శాఖ మంత్రి కళావెంకట్రావు పర్యటిస్తారని స్థానిక నాయకులు యాళ్ల బాబు తెలిపారు. గురువారం కాజులూరులో ఆయన విలేకర్లలో మాట్లాడుతూ కాజులూరులో రూ.5 కోట్లతో నిర్మించ తలపెట్టిన భూగర్భ డ్రెయినేజికి శంకుస్థాపన చేసి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని, ఆర్యవటంలో నిర్మించే 133కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్రీడోత్సవాలకు విద్యార్థులు సిద్ధం

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థుల్లో పట్టుదలను, సృజనాత్మకతను, నిశితదృష్టిని, ఏకాగ్రతను, చురుకుదనాన్ని క్రమశిక్షణనూ పెంచే క్రీడలను పరిచయం చేస్తూ ఉత్సాహంగా క్రీడోత్సవాలకు శ్రీకారం చుడుతున్నట్టు లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ డైరక్టర్ సుగుణ చెప్పారు. రెండో వార్షిక క్రీడోత్సవాలకు తమ విద్యార్థులు తయారుగా ఉన్నట్టు చెప్పారు. ఐకె విద్యార్థులు మొదలుకుని సెకండరీ విద్యార్థుల వరకూ ఉత్సాహంగా పాల్గొని తర్ఫీదు పొందినట్టు చెప్పారు.



సామగ్రి అందజేస్తున్న సర్పంచ్

అంగన్‌వాడీలకు వంటపాత్రల పంపిణీ

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు గురువారం సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వంట పాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలను మెరుగు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ జట్ల రాంబాబు, మాస నూకరత్నం, అచ్చయమ్మ, సోమమ్మ పాల్గొన్నారు.

నేడు మాజీ ఎంపీ గోపాలకృష్ణ వర్ధంతి

ప్రజాశక్తి-పెద్దాపురం

మాజీ ఎంపీ తోట గోపాలకృష్ణ 6వ వర్ధంతి సభ పెద్దాపురంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి తోట గోపాలకృష్ణ తనయుడు తోట సుబ్బారావు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మరిడమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో ఈ నెల 5న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

10, 11, 12 తేదీల్లో కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం శ్రీవీర్రాజు హైస్కూల్ పూర్వ విద్యార్థులు సంక్రాంతి సందర్భంగా ఈ నెల 10,11,12 తేదీల్లో హైస్కూల్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు పూర్వ విద్యార్థులు కొండరాజు, మురళీకృష్ణ, కౌన్సిలర్ వాసంశెట్టి గంగ తెలిపారు. ఈ పోటీలు సాయంత్రం 5 గంటల నుంచి ఫ్లడ్‌లైట్ల వెలుగులో నిర్వహిస్తామని తెలిపాపారు. ప్రథమ బహుమతి సాధించిన జట్టుకు రూ.10 వేలు, ద్వితీయస్థానం జట్టుకు రూ.8 వేలు, తృతీయస్థానం జట్టుకు రూ.6 వేలు నాలుగో స్థానం సాధించిన జట్టుకు రూ.4 వేలతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతి ఉంటుందన్నారు. పోటీలు ముగిసిన అనంతరం బహుమతి ప్రదానం ఉంటుందని చెప్పారు.

రత్నగిరికి సోలార్ విద్యుత్ ఏర్పాటుపై సర్వే

ప్రజాశక్తి-అన్నవరం

రత్నగిరి, సత్యగిరి కొండలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు కేంద్రపథకం కింద ఏర్పాటు చేసిన సూర్య మిత్ర ప్రాజెక్టు ఆధ్వర్యంలో సర్వే చేస్తున్నారు. గురువారం ఈ ప్రాజెక్టు ప్రతినిధులు శంకరప్రసాద్, అప్పలనాయుడు ఆధ్వర్యంలో 30 మంది శిక్షణ పొందిన విద్యార్థులు క్షేత్రస్థాయిలో తిరిగి సర్వే నిర్వహించారు. అన్నవరం దేవస్థానంలో సేవ్ ద పవర్, సేవ్ ద మనీ అనే నినాదాలతో సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలనే ఆకాంక్షతోనే ఈ విద్యుత్ సర్వే చేస్తున్నామని ఇఒ ఎం.జితేంద్ర తెలిపారు.

సత్యదేవుని హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం వీరవెంకటసత్యనారాయణ స్వామి వారికి హుండీల లెక్కింపు ద్వారా రూ. 1,26,26,185లు ఆదాయం లభించింది. గురువారం స్వామివారి నిత్య కల్యాణమండపం ఆవరణలో దేవస్థానం ఇఒ ఎం.జితేంద్ర సమక్షంలో అధికారులు 38 రోజుల్లో వచ్చిన వివిధ హుండీల్లో వచ్చిన కానుకలను గురువారం లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో నగదుతో పాటుగా 133 గ్రాముల బంగారం, 780 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ లభించినట్లు ఇఒ ఎం.జితేంద్ర తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), సింగిలిదేవి సత్తిరాజు, దేవస్థానం ఎసి ఇ.జగన్నాధరావు, ఎఇఒలు, పర్యవేక్షణాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హోమియోకు పెరుగుతున్న ఆదరణ

ప్రజాశక్తి - కోటనందూరు



పరీక్షలు నిర్వహిస్తున్న చంద్రశేఖర్

హోమియో వైద్యానికి ప్రజల్లో మంచి ఆదరణ పెరుగుతోందని అల్లిపూడి హోమియో వైద్యాధికారి వై.చంద్రశేఖరావు అన్నారు. ఇప్పటి వరకూ జగన్నాధపురం, ఇండుగపల్లి, భీమవరపు కోట, అల్లిపూడి గ్రామాల్లో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. సుమారు 450 మందికి పైగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. గ్రామాల్లో అధికంగా కీళ్ల వాపులు, మోకాళ్ల నొప్పులు, ఒంటినొప్పులు, వ్యాధులు గల రోగులు అధికంగా ఉన్నారని ఆయన చెప్పారు. దీర్ఘకాలిక, మొండి వ్యాధుల సైతం హోమియో వైద్యం ద్వారా నయం చేయవచ్చని ఆయన అన్నారు. కిడ్నీ సమస్యలకు, కిడ్నిలో రాళ్ళు ఉన్న, కిడ్నీ వాపులకు సంబంధించి హోమియో వైద్యులతోనే పూర్తిస్థాయి నివారణ జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కొండయ్య పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో సిబ్బంది చేతివాటం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలోని చింతలూరులో పింఛన్ల పంపిణీలో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. దీంతో ఇచ్చే రూ.వెయ్యి పింఛనును రూ.950లుగా పంచాయతీ సిబ్బంది మార్చేశారు. వృద్ధులకు ఇచ్చే పింఛనును కూడా సిబ్బంది వదలడం లేదు. చింతలూరు గ్రామంలో సుమారు 270 మంది పింఛనుదారులు ఉన్నారు. ప్రత్తిపాడు మండలంలో చింతలూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులు బుధవారం పంచాయతీ కార్యాలయానికి పింఛను తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారుల చేతిలో పంచాయతీ సిబ్బంది రూ.950 మాత్రమే పెట్టారు. దీంతో లబ్ధిదారులు ఆశ్చర్యానికి గురయ్యారు. పంచాయతీ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్న ఒక ఉద్యోగి రూ.50 కమీషన్ తీసుకుంటున్నామని, పండుగ మాములు అని చెప్పడంతో ఫించన్‌దారులు గగ్గోలు పెట్టారు. అయితే ఫించన్లు ఇచ్చే రూ.వెయ్యిని ముందుగానే చిల్లర మార్చి రూ.950 చెల్లించినట్లు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే పింఛనులో ఇలా రూ.50 తగ్గిస్తే ఎలా అని గగ్గోలు పెట్టారు. దీనిపై ప్రత్తిపాడు ఎంపిడిఒ ఎస్‌వి చలాన్ని వివరణ అడగ్గా పింఛన్లు రూ.50 తీసుకుంటున్నట్టు సమాచారం తమకు వచ్చిందని, అయితే దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామసభలో అధికారుల నిలదీత

ప్రజాశక్తి -పెద్దాపురం

కట్టమూరులో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రజల నుంచి అదనపు సొమ్ము వసూలు చేశారని అధికారులను నిలదీశారు. సభలో పాల్గొన్న జెసి మల్లికార్జునకు వారు ఫిర్యాదు చేశారు. వైసిపి నాయకులు రంగనాథం శ్రీనివాస్, గంటా విజయకుమార్, నల్లల గోవిందు మాట్లాడారు. తమ గ్రామంలో స్వచ్ఛ భారత్, ఉపాధి హామీ పథకాల ద్వారా మరుగుదొడ్లు నిర్మించారన్నారు. ఈ మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.15 వేలు ప్రభుత్వం అందిస్తుండగా లబ్ధిదారుల నుంచి మరో రూ.రెండు వేలు వసూలు చేశారని చెప్పారు. అదనపు సొమ్ము వసూలు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో నాణ్యతగా ఈ మరుగుదొడ్లు నిర్మించలేదని ఆరోపించారు. దీనిపై జెసి మల్లికార్జున స్పందిస్తూ వెంటనే ఈ విషయంపై విచారణ జరిపించాలని ఆర్‌డిఒను ఆదేశించారు. సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆర్‌డిఒ వి. విశ్వేశ్వరావు, ఎంపిడిఒ పి.వసంతమాధవి, ఎఎంసి చైర్మన్ ముత్యాల రాజబ్బాయి, జెడ్‌పిటిసి సుందరపల్లి శివనాగరాజు, ఎంపిటిసి గుత్తుల సూర్యవతి, అడపా గంగాధరం, ఇఒపిఆర్‌డి కరక హిమామహేశ్వరి పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి చినరాజప్ప

ప్రజాశక్తి-జగ్గంపేట

పేదలందరికీ ప్రయోజనం చేకూర్చే సంక్షేమ పథకాలను అందరికీ అందజేస్తామని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని మల్లిసాలలో నిర్వహించిన జన్మభూమి మావూరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగ్గంపేట కాకినాడ రోడ్డులో రూ.62 లక్షలతో నూతనంగా నిర్మించిన విశాల సహకార పరపతి సంఘం భవనం, రూ.42 లక్షలతో నిర్మించిన మార్కెట్ కమిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు రుణాలు, సబ్సిడీ ద్వారా విత్తనాలు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుందన్నారు. రైతులు పండించిన పంటలను దాచుకునేందుకు గొడౌన్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమకం ద్వారా ఎంతోమంది పేదవారికి లబ్ధిచేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, స్థానిక ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సుబ్బారావు, డిసిసిబి ఛైర్మన్ వరుపుల రాజా, ఎఎంసి ఛైర్మన్ ఎస్‌విఎస్.అప్పలరాజు, ఎంపిపి గుడేల రాణి, వైస్ ఎంపిపి మారిశెట్టి భద్రం, సర్పంచి సాలాపు పైడమ్మ, అత్తులూరి సాయిబాబు, కొత్త కొండబాబు, తహశీల్దార్ ఎల్.శివమ్మ, జన్మభూమి ప్రత్యేకాధికారి పాల్గొన్నారు.


ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ పాఠశాల

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలోని ఎస్‌సి కాలనీలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల తన పేరును సార్థకం చేసుకునేవిధంగా అభివృద్ధి పథంలో పయనిస్తోంది. ఈ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా మౌలిక వసతుల కల్పనలోనూ, విద్యా బోధనలోనూ ఆదర్శంగా నిలిచింది. గురువారం సర్వశిక్షాభియాన్ అరడమిక్ మోనిటరింగ్ అధికారి సత్యనారాయణ, ఎఎంఒ చామంతి నాగేశ్వరావు, ఎంఇఒ జివిఆర్.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాల తరగతి గదులను ఆవరణను, మధ్యాహ్నభోజన పథక నిర్వహణను, టాయిలెట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వై.కళాకుమారి మాట్లాడుతూ సూరంపాలెం పవర్‌గ్రిడ్ సంస్థ ఈ పాఠశాల అభివృద్ధికి రూ.20 లక్షలు ఆర్థిక సాయం అందించినట్టు చెప్పారు. ఈ నిధులతో స్కూల్ భవనం, టాయిలెట్లు, బెంచీలు, కుర్చీలు, బీరువాలు, కంప్యూటర్లు సమకూర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, బాపేశ్వరావు, దుక్కయ్య, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి



శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు

సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీకి చెందిన ఇసిఇ విభాగం, ఐఎస్‌టిఇ సౌజన్యంతో చేపట్టిన రెండు రోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి టూల్స్ అండ్ అప్లికేషన్స్ పేరిట ఎన్‌ఐటి, ఎస్‌యుఆర్‌టికెఎల్‌కు చెందిన నానేశ్వరనాథ్ ఆధ్వర్యంలో ఈ రెండురోజుల వర్క్‌షాప్ నిర్వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ టికె రామకృష్ణారావు తెలిపారు. ఈ వర్క్‌షాప్ కళాశాలకు చెందిన ఇసిఇ బ్రాంచ్ తృతీయ, నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.రామకృష్ణ, ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్‌వి.కృష్ణ, ప్రొఫెసర్ డి.కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

6న గండేపల్లికి మంత్రి లోకేష్ రాక

ప్రజాశక్తి-గండేపల్లి

ఈ నెల 6న పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామానికి వస్తున్నారని జెడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, గృహనిర్మాణశాఖ డైరక్టర్ కందుల కొండయ్యదొర తెలిపారు. గురువారం జగ్గంపేట గ్రామంలో నిర్వహించిన సొసైటీ భవనం ప్రారంభోత్సవంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి నారా లోకేష్ వస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో టిడిపి కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు. 6న జరుగుతున్న జన్మభూమికి పి.నాయకంపల్లి గ్రామానికి మండలంలో ఉన్న టిడిపి కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందుల చిట్టిబాబు, సొసైటీ అధ్యక్షులు పరిమి బాబు, తదితరులు ఉన్నారు.

ఆదర్శనీయురాలు సావిత్రిబాయి ఫూలే

ప్రజాశక్తి-పెద్దాపురం

భారతదేశంలో తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయ్ ఫూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపిడిఒ పి.వసంతమాధవి అన్నారు. గురువారం స్థానిక మహాత్మగాంధీ మున్సిపల్ పాఠశాలలో బి.రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన సావిత్రిబాయ్ జయంతి సభల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాటి సమాజంలో విద్యకు పూర్తిగా దృఢంగా ఉన్న మహిళలకు విద్యా బోధన చేసేందుకు ఆమె ఎన్నో పోరాటాలు చేశారన్నారు. నాటి నుంచి నేటివరకు సమాజం ఎంతో అభివృద్ధి చెందినా సమాజంలో మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎం.విజయగౌరి మాట్లాడుతూ విద్యావంతులైన మహిళలు సావిత్రిబాయ్ ఫూలేను ఆదర్శంగా తీసుకుని మహిళా అభ్యుదయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిఆర్.శేషాద్రి, మేనేజర్ ప్రసాద్, యుటిఎఫ్ నాయకులు కె.హేమలత, ఎన్.ఉషారాణి, పి.విజయలక్ష్మి, జి.వెంకట్రావు, ఎమ్.శివప్రసాద్, ఎన్. గంగరాజు, జివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు పెద్దాపురంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లోని ఆదిత్య ఫార్మసీ విద్యార్థులు శుక్రవారం పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఫార్మసీ కళాశాల డైరక్టర్ డాక్టర్ కె.రవి శంకర్ తెలిపారు. ఈ శిబిరంలో రక్తపోటు నిర్ధారణ పరీక్షలు, రక్తపోటు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బిఎంఐ వ్యాక్సిన్‌లో ప్రాముఖ్యత, పిల్లలకు నులి పురుగుల నివారణ మందులు, బాలింతలకు తీసుకోవాల్సిన ఆహారాల గురించి తెలియజేసినట్టు చెప్పారు. పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-కోటనందూరు

ఎస్‌సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడతామని అధికార పార్టీకి చెందిన నేతలు ప్రకటించడంపై మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతతి కిరణ్‌కుమార్ నేతృత్వంలో మెయిన్ సెంటర్‌లో గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిగతాల వీరబాబు మాట్లాడుతూ దళితులను విడగొట్టి రాజకీయం చెలాయిస్తున్న అన్ని పార్టీల నాయకులనూ ఆయన హెచ్చరించారు. వర్గీకరణ చెల్లదంటూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా రాజకీయ మనుగడ కోసం కొన్ని రాజకీయ పార్టీలు పదేపదే వర్గీకరణ ప్రస్తావన తీసుకొస్తూ దళితుల మధ్య చిచ్చు పెడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోర దేవానందం, మాజీ జెడ్పిటిసి పెదపాటి అమ్మాజీ, కుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా?

వందల్లో అర్జీలు... పదుల్లో పరిష్కారాలు

ప్రజాశక్తి - మోతుగూడెం

టిడిపి ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభలు గిరిజనుల సమస్యలను పరిష్కరించలేకపోతున్నారు. ఇప్పటికే నాలుగు విడతలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినా అనుకున్న మేర ఫలితాలను రాబట్టలేకపోయింది. నాలుగు విడతల్లోనూ అర్జీలు పెట్టుకున్న చాలా మందికి నేటికీ పరిష్కారం లభించలేదు. దరఖాస్తు చేసుకున్నా ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయనే సమాచారం ఇచ్చే నాధుడే కరువయ్యాడు. నిరక్ష్యరాసులైన గిరిజనులను అధికారులు మోసగిస్తున్నారు. ఒక దరఖాస్తుపై ఒక సమస్యను మాత్రమే రాయాల్సి ఉంది. ఇది తెలియని గిరిజనులు ఒకే పత్రంలో అన్ని సమస్యలను పొందుపరుస్తున్నారు. ఇలాంటి వాటిని అధికారులు పరిశీలించకుండానే మూలన పడేస్తున్నారు. చింతూరు మండలంలోని గూడూరు, మోతుగూడెం, కొత్తపల్లి పంచాయతీలలో సుమారూ 35 మంది వివిధ పింఛన్ల కోసం గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్నారు. నేటికీ వారికి ఎలాంటి పింఛను మంజూరు కాలేదు.

భర్త మృతి చెంది 15 ఏళ్లయినా అందని పింఛను

సుకుమామిడి గ్రామం కొత్తపల్లి పంచాయతీ సుకుమామిడి గ్రామానికి చెందిన కోలాటి బుజ్జమ్మ భర్త 15 ఏళ్ల క్రితం మృతి చెందాడు. పలుమార్లు జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆమె పింఛను కోసం దరఖాస్తు చేసుకుంది. కాని నేటికీ పింఛను అందించలేదు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా పింఛను అందించి ఆదుకోవాలని ఆమె కోరుతోంది.

కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేదు

ఎస్.ప్రసాద్, మోతుగూడెం

పుట్టినప్పటి నుంచి వికలాంగునిగా ఉన్నాను. చింతూరులో పలుమార్లు నిర్వహించిన సదరమ్ క్యాంపులకు హాజరయ్యారు. పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నా పింఛను మంజూరు కాలేందు. గత జన్మభూమిలో సైతం పింఛను కోసం దరఖాస్తు పెట్టుకున్నాను. అయితే నేటికీ మంజూరు కాలేదు. ఈనెల 9న మోతుగూడెంలో నిర్వహించనున్న ఐదో విడత జన్మభూమికి దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా పింఛను అందించారు.

ప్రజాప్రతినిధులు అంటే చులకనా?

ప్రజాశక్తి -రంపచోడవరం రూరల్

ప్రజాప్రతినిధులంటే అంత చులకనా? అంటూ జెడ్‌పటిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంపచోడవరం మండల పరిషత్ అధికారులు ప్రజాప్రతినిధులను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. మండలంలో జరుగుతున్న జన్మభూమిపై అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వాపోతున్నారు. ప్రజలకు సైతం జన్మభూమిపై ఎలాంటి సమాచారం ఇవ్వట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంపచోడవరంలో జన్మభూమి రద్దయిన విషయం చెప్పకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు.



పరీక్షను పర్యవేక్షిస్తున్న సబ్‌కలెక్టర్

రేషన్ డీలర్లకు అర్హత పరీక్ష పూర్తి

ప్రజాశక్తి - చింతూరు

చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఎటపాక మండలాల్లో ఖాళీగా ఉన్న 9 రేషన్ షాపు డీలర్ల నియామకం కోసం ఎటపాక సబ్‌కలెక్టర్ అభిషిక్త్‌కిషోర్ గురువారం చింతూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్హత పరీక్ష నిర్వహించారు. తొమ్మిది డీలర్ల పోస్టుల నియామకం కోసం 56 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు 52 మంది హాజరయ్యారు. ఈ పరీక్షా ఫలితాలను త్వరలో ప్రకటిస్తామని, అనంతరం నియామకాలు చేపడతామని సబ్‌కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలను విలీన మండలాల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

పరిసరాల శుభ్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - అడ్డతీగల

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలంటూ అడ్డతీగల జెడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎపిఆర్ గురుకుల పాఠశాల, ఎపిఆర్ గురుకుల జూనియర్ కళాశాల, జెడ్‌పిహెచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయరాదంటూ నినదించారు.

మారేడుమిల్లి : వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతిఒక్కరూ పాటించాలని మారేడుమిల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌కె.అహ్మద్ అలీషా అన్నారు. గురువారం గిరిజన సంక్షేమ గురుకుల కార్యదర్శి ఆదేశాల మేరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రంపచోడవరం రూరల్ : స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల సెక్రటరీ శ్రీదేవరవాసు ఆదేశాల మేరకు రంప చోడవరం గిరిజన గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ర్యాలీని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విఆర్ పురం : పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల ఉపయోగంతో అంటు వ్యాధులను నివారించొచ్చని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సాయికుమార్ మాట్లాడారు. బహిరంగ మల, మూత్ర విసర్జనలకు పాల్పడరాదన్నారు. వ్యక్తిగత మరుగు దొడ్లను వినియోగించాలని కోరారు. బహిరంగ మలవిసర్జనను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, విజయకుమార్, రవి, సత్యనారాయణ, జూనియర్ అస్సిస్టెంట్ ఆంజనేయులు, విద్యార్థులు హరిచంద్ర ప్రసాద్, వంశీసాయి కృష్ణ, సత్యనారాయణ దొర, స్వప్న, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శుల నియామకం

ప్రజాశక్తి - విఆర్ పురం

మండలంలోని 11 గ్రామపంచాయతీలకు ఐటిడిఎ పిఒ ఆదేశాల మేరకు విఆర్‌ఒల్నుఉ ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శులుగా నియమించామని ఎంపిడిఒ కె.రామలింగేశ్వరావు తెలిపారు. ఇటివల వరకు ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు గత నెల 20న తెలంగాణను బదిలీపై వెళ్లిపోయారు. గురువారం ఎంపిడిఒ తన కార్యాలయంలో కార్యదర్శుల వివరాలను ఆయన విలేకర్లకు వెల్లడించారు. ములకలపల్లికి సోడి రెడ్డి, రామవరం, కుందులూరులకు ఎ.నాగరాజు. రాజుపేట, చిన్నమట్టపల్లిలకు కె.జోగారావు, పెద్దమట్టపల్లికి సిహెచ్.మోహన్, రేఖపల్లి, శ్రీరామగిరి, తమ్మిలేరులకు ఎస్.రామచంద్రం, జీడిగుప్పకు దానె సూరిబాబు, వడ్డిగూడేనికి ఎం.నాగేశ్వరాలను నియమించారు.

క్రీడల్లో రాణించాలి : ఎంఎల్‌ఎ రాజేశ్వరి

ప్రజాశక్తి - గంగవరం

బాలికలు క్రీడల్లో రాణించాలని ఎంఎల్‌ఎ వంతల రాజేశ్వరి అన్నారు. గురువారం కొత్తాడ కెజిబివి పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎంఎల్‌ఎ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మాజీ ఎంఎల్‌ఎ శీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలతో పాటు విద్యలో రాణించి ముందుకు సాగాలన్నారు. క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఎంపిపి తీగల ప్రభ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు మండలంలో నిర్వహించడం గర్వకారణమన్నారు. తొలుత కస్తూరిబా గాంధీ చిత్ర పటానికి ఎంఎల్‌ఎ రాజేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలగించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు సూర్యకాంతం, ఎంఇఒ మల్లేశ్వరరావు, కెజిబివి ప్రత్యేకాధికారి పద్మావతి, ఎంపిటిసి సభ్యులు వరలక్ష్మి, ఎస్‌ఎస్‌ఎ సిబ్బంది, పీడీలు, పిఇటిలు పాల్గొన్నారు.

జన్మభూమిలో నిలదీతలు

ప్రజాశక్తి - విఆర్ పురం

ఉపాధి కూలి, బిల్లులు వెంటనే చెల్లించాలంటూ జన్మభూమిలో పెద్దమట్టపల్లికి చెందిన ఉపాధి కూలీలు అధికారులను నిలదీశారు. గురువారం మండలంలోని రాజుపేట, పెద్దమట్టపల్లి గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు గ్రామసభలు జరిగాయి. పెద్దమట్టపల్లి గ్రామసభలో గిరిజనులు ఉపాధి, హౌసింగ్ శాఖల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్, ఉపాధి ఎపిడి నారాయణరాజు హాజరయ్యారు. ఉపాది హామీ పథకం పెండింగ్ బిల్లుల విషయం తేల్చే వరకు గ్రామసభ జరగనివ్వమని గిరిజనులు మోసం చందరావు, మిడియం పెంటయ్య పట్టుబట్టారు. ఈ నెలాఖరునాటికి పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేస్తామని హామీనిచాచరు. దీంతోవారు శాంతించారు. 40 ఇళ్ల వరకూ బిల్లులు అందకపోవడంపై గృహనిర్మాణ శాఖ ఎఇని గిరిజనుడు గుంపెనపల్లి వీరయ్య నిలదీశారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ తాను ఇటీవలే ఛార్జి తీసుకున్నానని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు ముత్యాల కుసుమాంబ, ఎంపిడిఒ కె.రామలింగేశ్వరావు, తహశీల్దార్ జివివికె.ప్రసాద్, ఎంఇఒ వివి.లక్ష్మీనారాయణ, సిడిపిఒ శంషాద్‌బేగం, డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : సమస్యలను పరిష్కరించలేని జన్మభూమి గ్రామసభలు ఎందుకంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వెంకటరెడ్డిపేట, రాయనపేట, చోడవరం, పురుషోత్తపట్నం గ్రామాల్లో జన్మభూమి సభలను నిర్వహించారు. అంతర్గత రహదారులు, తాగునీరు, రేషన్‌కార్డులు, వితంతు, వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు, వీధి దీపాలు తదితర సమస్యలను ప్రజలు అధికారుల వద్ద ఏకరువుపెట్టారు. గత జన్మభూమిలో సమస్యలు పరిష్కరిస్తారని చెప్పి కాలం వెల్లబుచ్చారే తప్ప నేటికి ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయిందని వెంకటరెడ్డి పేటకు చెందిన సిపిఎం నాయకులు సూరినేని రవి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగట్లేదని తుమ్మలనగర్ గ్రామస్తులు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్యామలత, తహశీల్దార్ చిన్నారావు, ఎంపిడిఒ రఘురామారావు, ఎంఇఒ నీలిబాలరాజు, డిటి జనకిరామయ్య, సర్పంచులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మోతుగూడెం : చింతూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సుకుమామిడిలో గురువారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతూరు తహశీల్దార్ తేజేశ్వరరావు, ఎపిఒ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. పింఛను, రేషన్‌కార్డులు, పక్కా గృహాల సమస్యలపై గ్రామస్తులు ఏకరువు పెట్టారు.



విఆర్‌పురంలో సమస్యలపై నిలదీస్తున్న గిరిజనులు

గతంలో దరఖాస్తు చేసుకున్నా నేటికీ మంజూరు చేయలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గంగవరం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ వంతల రాజేశ్వరి అన్నారు. కొత్తాడ, ఎండపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి సభల్లో ఆమె పాల్గొన్నారు. మండల ప్రత్యేకాధికారి నాయుడు, ఎంపిడిఒ సుభాషిణి, తహశీల్దార్ చిన్నారావు, మాజీ ఎంఎల్‌ఎ శీతంశెడ్డి వెంకటేశ్వరరావు, ఎంపిపి తీగల ప్రభ, జెడ్‌పిటిసి పాము సూర్యకాంతం, డిసిసిబి డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

అడ్డతీగల : ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులందరికీ చేరాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డిఎఫ్ఒ నందిని అన్నారు. వేటమామిడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసుదొర, టిడిపి మండల అధ్యక్షులు ఆడారి నాగబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వంకా సతీష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశకిత - చింతూరు

చింతూరులో శుక్రవారం జరిగే సిపిఐ రెండో మహాసభలను జయప్రదం చేయాలని డివిజన్ కన్వీనర్ మండా దుర్గాప్రసాద్ సిపిఐ నాయకులకు, కార్యకర్తలను పిలుపునిచ్చారు. మోతుగూడెంలో జరిగే ఈ మహాసభకు ప్రతి గ్రామశాఖ నుంఎతీ సిపిఐ కార్యకర్తలు కదలి రావాలని ఆయన కోరారు. పోలవరం నిర్వాసితుల పరిహారం, నేలకోట ప్రాజెక్టు, విలీన మండలాల్లో గిరిజనుల సమస్యలపై మహాసభలో చర్చిస్తారన్నారు. అనంతరం కార్యాచరణ ప్రకటిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎస్‌కె.రంజాన్, చింతూరు మండల కార్యదర్శి మడదా రామచంద్రరావు, కూనవరం మండల కన్వీనర్ గుర్జా మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా సిపిఎం

ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను తిప్పికొట్టండి

బహిరంగ సభలో పలువురు వక్తలు



సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కృష్ణమూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సిపిఎం ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా ఉద్యమాలకు వెన్నంటి ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వంపై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు, ఎం.కృష్ణమూర్తి, మిడియం బాబూరావు మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకుల ప్రసంగాలు ప్రజలను ఆలోచింపజేశాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిడియం బాబూరావు మాట్లాడుతూ పేదల భూములను ప్రభుత్వం మింగేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2015లో అంగులూరు గ్రామాన్ని నేలమట్టం చేశారని, 140 ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ గిరిజన గ్రామం ప్రసుత్తం నామరూపాలు లేకుండా పోయిందన్నారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామాలు కనుమరుగవుతున్నాయన్నారు. గిరిజనులు వీధిన పడుతున్నారన్నారు. దేవీపట్నం మండలంలో గండికోట గ్రామాన్ని కూడా బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. గిరిజనులు, బాధితులు, రైతులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ సిపిఎం అనేక పోరాటాలు చేసి ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. జనాభా పెరుగుతున్నప్పటికీ ఉపాధి హామీ నిధులు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాలను ఉపయోగించి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ మోడీ ఎన్నికలకు ముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకొచ్చాక ఆ మాట మరిచారన్నారు. మోడీ చెప్పినట్లు దేశంలో పెట్టుబడులు రాలేదని, ఉద్యోగాలు రాలేదని విమర్శించారు. ఉద్యోగాలు రాకపోగా, ఉన్న పరిశ్రమలను ప్రభుత్వం మూసేస్తుందని, దీనివల్ల నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దనోట్ల రద్దు వల్ల దేశంలో 75 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. నల్లధనం తెస్తానన్న మోడీ ఇప్పటివరకు ఆ పని చేయలేదన్నారు. బ్యాంకుల్లో ప్రజలు దాచుకున్న డబ్బును మాయం చేసేందుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఇదే జరిగితే ప్రజలు బ్యాంకుల నుంచి సొమ్మును ఉపసంహరించుకుంటారని, బ్యాంకుల్లో డబ్బు లేదనే కారణంతో ప్రభుత్వ బ్యాంకులను ఎత్తివేయాలనే కుట్ర ఇందులో దాగి ఉందన్నారు. ప్రజలు దీన్ని గమనించి మోడీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని తీవ్రంగా విమర్శించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ భవిష్యత్తు సోషలిజానిదేనన్నారు. ప్రజలకు అండగా ఉండేది ఎర్రజెండాయేనని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలో ముస్లిం మత బోధకుడి హత్య కేసును మసిబూసి మారేడుకాయ చేస్తున్నారని విమర్శించారు. గతంలో అనేక కేసులను చంద్రబాబుప్రభుత్వం ఇలాగే చేసిందని గుర్తు చేశారు. సిఎంకు ఎర్రజెండా అంటే భయమన్నారు. ఓట్లు, సీట్లు లేవంటూ సిపిఎంను విమర్శించిన ముఖ్యమంత్రి ఆ పార్టీ అంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. గిరిజనులు, పేదలు, కార్మికులు, కర్షకుల తరపున పోరాడే పార్టీ సిపిఎం ఒక్కటేనని చెప్పారు. అట్టడుగువర్గాల సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచేందుకు సిపిఎం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టిఎస్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుతం మోడీ ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గతంలో ఇందిరాగాంధీకి ఎమర్జన్సీలో పట్టిన గతే మోడీకి త్వరలో పడుతుందని చెప్పారు. గుజరాత్‌లో మోడీ నియోజకవర్గంలో బిజెపికి డిపాజిట్ కూడా రాలేదని చెప్పారు. రాష్ట్రంలో బిజెపి, టిడిపిలు తిట్టుకుంటున్నట్లు నటిస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు కాఫర్‌డ్యాం కట్టి గ్రావిటీ ద్వారా నీళ్లిస్తామని ప్రభుత్వం చెబుతుందని, అటువంటప్పుడు ఎత్తు తగ్గించి ప్రాజెక్టును నిర్మిస్తే గిరిజనగ్రామాలు కూడా ముంపునకు గురి కావని చెప్పారు. ప్రభుత్వం ఈ విధంగా ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు.



టి.అరుణ్



చిచ్చడి మురళి

చింతూరు ఎంపిపి చిచ్చడి మురళి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ముంపు మండలాల గిరిజనులు చేస్తున్న పోరాటాలకు రాజమహేంద్రవరం ప్రజలు, ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలని కోరారు. రాజమహేంద్రవరంలో టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు ఆదివాసీల బతుకులను ఓసారి గమనించాలన్నారు. వారికి మద్దతివ్వాలని కోరారు. ఫారెస్ట్ అధికారులు కూడా గిరిజనులను వేధిస్తున్నారన్నారు. ఎన్నికలొస్తే ముంపు మండలాల ప్రజలు టిడిపిని చిత్తుగా ఓడిస్తారన్నారు. ఆ ప్రాంతంలో టిడిపి నాయకులు కూడా టిడిపిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పినప్పుడు గిరిజనులు స్పందించారు. ఈ సభలో సిపిఎం నాయకులు కుంజా సీతారామయ్య, తెడ్ల అబ్బాయి, తిలక్, పి.వెంకట్, కూనవరం ఎంపిపి కొమరం పెంటయ్య, విఆర్ పురం ఎంపిపి కారం సిరమయ్య, సిపిఎం నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు, పోలిన వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీనివాస్, బి.శేషావతారం, కిరణ్, మేకల నాగేశ్వరరావు, కుంజా రాధ, అచ్చారావు, లోతా రాంబాబు, ఎన్.రంగ, ఎన్.భీమేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దడాల సుబ్బారావు

ఆకట్టుకున్న పిట్టకథ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు చెప్పిన ఉల్లి, చేప కథలు సభికులను ఉత్తేజపర్చాయి. ఓ వ్యవసాయ కూలీ గేలం వేసి పెద్ద చేపను పట్టారని, ఆ చేపను ఇంటికి తీసుకెళ్లి తన భార్యను కూర వండమన్నాడన్నారు. అయితే భార్య ఇంట్లో బియ్యం లేవు, కూర సంగతి తర్వాత చూద్దాం, ఈ చేపను అమ్మి బియ్యం తీసుకురమ్మని చెప్పిందన్నారు. మరో వ్యక్తికి ఈ చేపను అమ్మితే అతని ఇంట్లో కూడా ఉల్లి, నూనె తీసుకురామని అతని భార్య చెప్పి పంపిందని, తర్వాత ఆ చేపను మరో చిరుద్యోగికి అమ్మాడని, అయితే అతని భార్య ఇంట్లో గ్యాస్ అయిపోయింది. గ్యాస్ తీసుకురమ్మని చెప్పడంతో ఆ చేపను తీసుకెళ్లి అతను గోదాట్లో పాడేశాడని చెప్పారు. అయితే 'గోదాట్లో పడిన చేప పైకి లేచి జై మోడీ.. జై చంద్రబాబు' అని గట్టిగా అరిచిందన్నారు. నిన్ను రక్షించి నీళ్లల్లో వేసింది నేనైతే వారికి జై కొడుతున్నావని చేపను ప్రశ్నించగా 'చేప మాట్లాడుతూ ఉల్లి, నూనె, గ్యాస్ అన్ని వస్తువుల ధరలు పెరగడం వల్లే నన్ను గోదాట్లో పడేశావని, ధరలు పెంచిన మోడీ, చంద్రబాబుకు జై కొట్టకపోతే ఎవరికి కొడతానంటూ' సమాధానం చెప్పిందన్నారు. ఈ కథ చెప్పినప్పుడు సభ చప్పట్లతో మారుమోగింది.

కదిలిన ఎర్రదండు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎర్రదండుతో రాజమహేంద్రవరం వీధులన్నీ ఎరుపెక్కాయి. ప్రజాపోరాటాల పార్టీ సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా మహాప్రదర్శన జనసందోహంతో పోటెత్తింది. ఏజెన్సీ సహా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సామాన్య జనం ప్రదర్శనలో ముందుకు సాగారు. అగ్రభాగాన పార్టీ నేతలు మాజీ ఎంపి మిడియం బాబూరావు, కృష్ణమూర్తి జిల్లా కార్యదర్శి అరుణ్, ఎంపిపిలు మురళి, చరమయ్య, కొమరం పెంటయ్య నడిచారు. ఈ సందర్భంగా కొమ్ము డ్యాన్సుల కోలాహలం నడుమ డప్పుదరువులు సందడి ఆకట్టుకున్నాయి. కోటిపల్లి బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్‌రోడ్డు మీదుగా సాగింది. మార్గమధ్యలో శ్యామలా సెంటర్, డీలక్స్ సెంటర్ వంటి చోట్ల పలువురు ప్రదర్శనకు ఘనస్వాగతం పలికారు. కోటగుమ్మం నుంచి పుష్కరఘాట్ మీదుగా సాగిన ప్రదర్శనను పలువురు ఆహ్వానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, వాటి ప్రభావాలను వివరిస్తూ సాగిన నినాదాలతో మార్గమధ్యలో సిపిఎం కార్యకర్తలు హోరెత్తించారు. ప్రజా సమస్యలను ఎక్కుపెట్టేలా గొంతెత్తి ప్రతిధ్వనించారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని, పెరుగుతున్న ధరల భారాన్ని నియంత్రించాలని రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ సాగింది. ప్రదర్శన వివిధ తరగతులకు చెందిన అసంఘటితరంగ కార్మికులు పాల్గొన్నారు. గిరిజనులు భారీ సంఖ్యలో సొంతవాహనాలపై తరలివచ్చారు. చింతూరు, ఎటపాక, విఆర్‌పురం, కూనవరం వంటి సుదూర ప్రాంతాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలిరావడం విశేషం. పలుచోట్ల పోలీసుల ఆటంకాలను సైతం ఎదుర్కొని వారు ప్రదర్శనలో పాల్గొనేందుకు వచ్చారు. ప్రదర్శన, బహిరంగ సభలో భాగస్వాములై సభ చివరి వరకు ఉండి నేతల ఉపన్యాసాలను ఆశక్తిగా విన్నారు. పలుచోట్ల చప్పట్లు కొడుతూ ప్రభుత్వ విధానాలపై తమ నిరసన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు న్యాయం జరగకపోతే చంద్రబాబు, మోడీలను గోదావరిలో కలుపుతామన్న నేతల ప్రసంగాలకు విశేష స్పందన లభించింది.

ర్యాలీలో ఆద్యంతం పలు ప్రదర్శనలను జనం ఆశక్తిగా తిలకించారు. ఏజెన్సీ ప్రాంతం ప్రత్యేకంగా చెప్పుకునే కొమ్ము డ్యాన్స్‌ను రాజమహేంద్రవరం నగర వాసులు ఆసక్తిగా తిలకించారు. చింతూరుకు చెందిన రమేష్‌బాబు కొమ్ము డ్యాన్స్ బృందం ఈ ప్రదర్శన ఇచ్చింది. లయబద్ధంగా నృత్యం చేస్తూ మన్యం సంస్కృతిని ప్రతిబింబించింది. గిరిజన సంప్రదాయాన్ని నగర వాసులకు చాటిచెప్పింది.



అభ్యుదయ గీతాలు ఆలపిస్తున్న పిఎన్ఎం కళాకారులు



ఐద్వా ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహిస్తున్న మహిళలు

మద్యం షాపును తొలగించాలని రాస్తారోకో

ప్రజాశక్తి - అమలాపురం

మద్యం షాపును తొలగించాలంటూ ఐద్వా ఆధ్వర్యంలో బండారులంక దంగేటివారిపాలెం మహిళలు రాస్తారోకో నిర్వహించారు. షాపును తొలగించాలని పలుమార్లు ధర్నా చేసినా షాపును తొలగించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా నగర కార్యదర్శి కె.నాగవరలక్ష్మి మాట్లాడారు. మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుగా చూడటం దారుణమన్నారు. సుప్రింకోర్టు నిబంధనలు పాటించకుండా జనావాసాల చెంత మద్యం షాపును ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు. అనంతరం స్థానిక మహిళలతో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కండిబోయిన వెంకటలక్ష్మి, రాయుడు భాగ్యలక్ష్మి, డి.నాగలక్ష్మి, డి.దుర్గాభవాని, కె.ప్రేమజ్యోతి డి.ధ్యానలక్ష్మి, ఆర్.వరలక్ష్మి, ఎం.బేబి, ఎం.దుర్గ, కె.శకుంతల తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దే ప్రధాన ధ్యేయం

కాకినాడ : సిపిఎస్ రద్దే ప్రధాన ధ్యేయంగా ఫెన్షన్ సాధన సమితి ఏర్పడిందని జిల్లా ఎన్‌జిఒల జెఎసి చైర్మన్ బూరిగ ఆశీర్వాదం అన్నారు. గురువారం స్థానిక ఎపిఎన్‌జిఒ హోమ్‌లో నిర్వహించిన పెన్షన్ సాధన సమితి సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. డిసెంబరు 16న విజయవాడలో ఎపిఎన్‌జిఒ, ఫ్యాప్టో, జాక్టో, ఎపిసిపి ఎస్‌యుఎస్, సంయుక్తంగా విశాల ఐక్య వేదిక ఏర్పడిం దన్నారు. రాష్ట్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీకి జెఎసి చైర్మన్ పి.అశోక్‌బాబు కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు. మూడు దశల ఉద్యమకార్యాచరణ ఖరారు చేశారన్నారు. దీనిలో భాగంగా తొలిదశలో జనవరి 9న తాలూకా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జెఎసి కన్వీనర్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు విడివిడిగా జరుగుతున్న ఉద్యమం ఒకే తాటిపైకి రావడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ డివి.రాఘవులు, జెఎసి కో-చైర్మన్ పిఎన్‌వి.సత్య నారాయణ, ఎపిటిఎఫ్ నాయకులు వై.వెంకట్రాజు, కె.ధర్మరాజు, ఎపిఎన్‌జిఒ ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ ఎమ్‌డి జియాఉద్దీన్ పాల్గొన్నారు.

పిఎన్‌ఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా వెంకటేశ్వర్లు



ఎటపాక : ప్రజా నాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఇసంపల్లి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అనంతపురం జిల్లాలో జరిగిన ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభల్లో ఈ ఎన్నిక జరిగిందని ఒక ప్రకటనల పేర్కొన్నారు. ఆయన గతంలో ఎటపాక సిపిఎం మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిం చారు. ఆయన ఎన్నికపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పోలవరం సాధన కోసం పాదయాత్ర

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, దీని కోసం పాదయాత్రను నిర్వహిస్తుందని ఆ పార్టీ బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఇంద్రపాలెంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోలవరం సాధన కోసం ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకూ పాదయాత్ర నిర్వహించనున్నామన్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజి నుంచి యాత్ర మొదలవుతుందన్నారు. దీనికి పాండిచ్చేరి ముఖ్యమంత్రి నారాయణసామి, ఎంపీ మల్లికార్జునఖార్గే వస్తారన్నారు.